# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 24, జూన్ 2024 | 16 పేజీలు




# అమ్మ ఆదర్శానికి ఆదరణ కరువు



- సర్కారు బడులకు నో ..
- ప్రైవేటు పాఠశాలలకు సై ..
- గణనీయంగా తగ్గిపోతున్న విద్యార్థుల హాజరు శాతం
- 28 పాఠశాలలు ప్రారంభించాల్సి ఉండగా కేవలం 3 మాత్రమేప్రారంభం

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఒక వైపు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాభోధనకు శ్రీకారం చుడుతుంది. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో రోజురోజుకు పుట్టగొడుగుల్లా ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పడిపోవడానికి ప్రధాన కారణమని తెలుస్తుంది. ఇదిలా ఉండగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు ఆకర్షితులై విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు బడుల్లో చేర్పిస్తున్నారు. ఫలితంగా గత దశాబ్ధాల కింద విద్యార్థినిలతో కిక్కిరిసిన ప్రభుత్వ పాఠశాలలు నేడు విద్యార్థులు లేక అనేక పాఠశాలల తలుపులు తెరుచుకోని సంఘటనలు జిల్లాలో ఉన్నాయి. జిల్లాలో సుమారుగా 60 పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడ్డ సంఘటనలు ఉన్నాయి. ఇటీవల నూతనంగా అధికార పగ్గాలు చేపట్టిన ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలను తిరిగి తెరిపించాలని విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించిన సందర్భంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

2లో...




# ధరణి దరఖాస్తులపై ఫోకస్

- క్షేత్రస్థాయిలో ఆరా తీస్తున్న అధికారులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికంగా పెండింగ్‌లో దరఖాస్తులు
- సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్న కలెక్టర్లు
- వచ్చే నెలాఖరు నాటికి పరిష్కారానికై చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. వరుస ఎన్నికల కారణంగా ఆరు మాసాలుగా ధరణి సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా ఉండిపోయాయి. రెవెన్యూ అధికారులు అంతా ఎన్నికల బిజీలో ఉండిపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఆరు మాసాలుగా ధరణి సమస్యలు దరఖాస్తులకే పరిమితమయ్యాయి. ప్రభుత్వము ఇప్పుడిప్పుడే పాలనపై ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి ధరణిని వ్యతిరేకిస్తుంది. తప్పులు తడకలు చోటు చేసుకోవడంతో ధరణి రద్దుచేసి కొత్త విధానానికి రూపకల్పన చేస్తామని శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ధరణి పోర్టల్ రైతులకు నష్టాన్ని కలిగిస్తుందని, కొత్త పోర్టల్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సదరు కమిటీ అధ్యయనం చేసింది. ప్రస్తుతము కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ధరణిని కొనసాగిస్తూ పెండింగ్ సమస్యలపై దృష్టి సారించింది. జిల్లాల వారీగా పెండింగ్ దరఖాస్తులు వివరాలను అధికారులు సేకరించారు.

2వ పేజీలో...


# వరి రైతుకు దక్కని మద్దతు

ప్రత్యేకకథనం...

- వరికి మద్దతు దరపై రైతన్న పెదవి విరుపు
- గత ఏడాది రూ.143 పెంపు.. ఈ ఏడాది రూ.117తోనే సరి
- పదేళ్లలో క్వింటాలుపై పెరిగింది రూ.890 మాత్రమే
- భారీగా పెరిగిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు, కూలీ రేట్లు
- వరి సాగుపై రైతుల్లో సన్నగిల్లుతున్న ఆసక్తి



**నలగొండ అర్బన్ ప్రభాతవార్త:** వానాకాలం సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం పంటల మద్దతు ధర పెంచుతూ రైతులకు తీపి కబురు అందించింది. 13 రకాల పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు పెంచుతూ ఈనెల 19వ తేదీన కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. జిల్లాలో పత్తి, వరి, కంది పంటలు అధికంగా సాగవుతుండగా.. పెంచిన ధరలు, కంది పంటలకు కాస్త ఊరటనివ్వగా వరి పంట ధర రైతులను నిరాశకు గురి చేస్తోంది. జిల్లాలో 11.47 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. అధికంగా తృణధాన్యాలు, నువ్వు, పెసర పంటలకు ధర పెంచారు. కమిషనర్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్(సీఏసీపీ) సూచించిన ధరలు సాగుకయ్యే ఖర్చు కన్నా తక్కువగానే ఉన్నాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగుకు అనుగుణంగా ధరలు పెంచాలని కొద్ది రోజుల క్రితం సీఏసీపీకి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 5.40 లక్షల ఎకరాలలో రైతులు పత్తి సాగుకు సిద్ధమయ్యారు.

# ధరణి దరఖాస్తులపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఎక్కువ శాతం పెండింగ్ దరఖాస్తులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నట్లు తెలుస్తుంది. ధరణి పోర్టల్‌ను గత ప్రభుత్వము రైతుల సంక్షేమానికై ప్రవేశపెట్టింది. సమీకృత భూముల రికార్డులు, రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయతర ప్రజల ఆస్తులు నమోదు చేసే అధికారిక పోర్టల్ ధరణి, ఈ పోర్టల్‌ను దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభించింది. ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచడంతోపాటు భూమి రిజిస్ట్రేషన్లు, ముటేషన్లు, జవాబుదారితనం, ఆస్తుల బదిలీలు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం. భూములకు సంబంధించి నమోదు, వారసత్వ విభజనను సరళీకృతం చేయడం, రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను కొద్ది నిమిషాల్లోనే పూర్తి చేయడం ధరణి ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను వెంటనే అందించడం తదితర సేవలను ధరణి పోర్టల్ ద్వారా పొందవచ్చు. ఈ పోర్టల్‌ను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 29 అక్టోబర్ 2020 సంవత్సరంలో మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ప్రారంభించారు. నాటి నుండి ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూములకు సంబంధించి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కాగా పట్టా భూములు ధరణిలో ప్రభుత్వ భూములుగా సూచించడం, సర్వే నెంబర్లు తప్పుగా నమోదు కావటం తదితర సమస్యలను కొంతకాలంగా రైతులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పలు సందర్భాల్లో ధరణి పోర్టల్‌తో నష్టపోతున్నామని ఆవేదనకు గురైన రైతులు ఎంతోమంది ఉన్నారు. ఈ క్రమంలోనే రైతుల ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కార దిశగా చర్యలు చేపట్టింది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల స్థాయిలో కలెక్టర్ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయిలో సిబ్బంది పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీస్తున్నారు. వచ్చిన దరఖాస్తులు ఎంత మేరకు వాస్తవము తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. జూలై నెలాఖరు నాటికి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిశీలించి రైతుల సమస్యలను పరిష్కరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆయా జిల్లా కలెక్టర్లు కూడా ప్రత్యేక దృష్టి సారించారు. పలుచోట్ల భూములు వివాదంలో ఉన్నాయి. వాటికి సంబంధించి రికార్డులు కూడా లేవు. కొందరు భూములకు సంబంధించి కోర్టులను కూడా ఆశ్రయించారు. దీంతో వాటిని జాగ్రత్తగా పరిశీలించి జాబితాలను తయారు చేయాలని ఉన్నతాధికారులు తహసిల్దార్‌లను ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయిలో తహసిల్దారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో అధికంగా 16,733 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 7,293 దరఖాస్తులు, యాదాద్రి బువనగిరి జిల్లాలో 8,342 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వరస ఎన్నికల నేపథ్యంలో పెండింగ్ దరఖాస్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఎక్కువగా నిషేధిత భూములకు సంబంధించి దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు అంటున్నారు. ఒక సర్వే నెంబర్‌లో పట్టా భూమి ఉండగా ప్రభుత్వ భూమిగా చూపించడం, సదరు సర్వేనెంబర్‌లోని మిగిలిన భూములు కూడా ప్రభుత్వ భూములుగా చూపించడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. సమస్య పరిష్కారానికై రైతులు ఒకవైపు కలెక్టర్లు, మరోవైపు సీసీఎల్‌ఏ వరకు వెళ్లాల్సి వస్తుంది. దీంతో రైతులకు ఇబ్బందులు తీవ్రమయ్యాయి. ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో రెవెన్యూ, అటవీ భూములతో పాటు పోడు భూములకు సంబంధించి దరఖాస్తులు పెద్ద సంఖ్యలోనే ఉన్నాయి. తహసిల్దార్ కార్యాలయాల్లోని ఎక్కువ సంఖ్యలో దరకాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఈ మధ్యకాలంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు కొత్త కలెక్టర్లు వచ్చారు. నారాయణరెడ్డి, తేజస్ నందలాల్ పవర్‌లు అధికారులతో ఎప్పటికపుపడు ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమావేశాలు నిర్వహిస్తూ పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశిస్తున్నారు. ఒకవైపు కలెక్టర్లు, మరోవైపు ఆర్డీఓలు, తహసిల్దార్‌లో ఇదే పనిలో నిమగ్నమయ్యారు. వచ్చే నెలాఖరు నాటికి ధరణి పెండింగు సమస్యల పరిష్కారమే లక్షనంయగా కార్యచరణ రూపొందించి చర్యలు చేపట్టారు. చెక్ లిస్టులను తయారు చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ నెలల తరబడి పరిష్కారానికి నోచని ధరణి సమస్యలకు తెర పడనుంది. ప్రభుత్వము, రెవెన్యూ శాఖ ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

# అమ్మ ఆదర్శానికి ఆదరణ కరువు

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో 28 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ పాఠశాలలు లేనట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించారు. వీటిని తెరిపించేందుకు జిల్లా విద్యాశాఖ పడరాని పాట్లు పడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆశించిన స్థాయిలో సాకారం లభించకపోతుండడంతో కేవలం 3 పాఠశాలలు మాత్రమే ప్రారంభం అయ్యాయి. నారాయణపురం మండలంలో వాత్యతండా స్కూల్ ప్రారంభం అయ్యి 10 మంది విద్యార్థులు అడ్మిషన్‌లు పొందగా పళ్ళగుట్ట తండాలో ఆరుగురు విద్యార్థులు అడ్మిషన్‌లు పొందడంతో పాఠశాలలు ప్రారంభించారు. ఈ మండల వాసి అయిన డిప్యూటీ ఇంజనీర్ బన్సీలాల్ వాత్యతండా స్కూల్‌ను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారు. మోత్కూరు మండలంలో మూడు పాఠశాలలు మూతపడితే అందులో కేవలం రాగిబావి గ్రామంలో 8 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందడంతో పాఠశాలలు తిరిగి ప్రారంభించారు. మిగిలిన 25 గ్రామపంచాయతీల్లో విద్యార్థులు లేక పాఠశాలలను తెరవలేకపోయారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలను మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద నిధులు కేటాయించి సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నా విద్యార్థులు మాత్రం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళడానికి ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు నిరూపయోగంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకం కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు మన ఊరు మన బడి కింద ఆలేరు నియోజకవర్గంలో 106, భువనగిరి నియోజకవర్గంలో 76, మునుగోడు నియోజకవర్గంలో 35, నకిరేకల్ నియోజకవర్గంలో 15, తుంగతుర్తి నియోజకవర్గంలో 19 పాఠశాలలకు సుమారుగా రూ.48 కోట్ల నిధులను మంజూరు చేసింది. సదరు పనులు సైతం పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా పరిధిలో 558 పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం, సుమారుగా రూ.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి సరస్వతి నిలయాల్లో అన్ని హంగులతో సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుడుతున్నా .. విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి పది రోజులు గడిచిపోతున్నా అడ్మిషన్‌లు పొందడానికి ఆశించిన స్థాయిలో ఆసక్తి కనపరచడం లేదు. దీనికి ప్రధాన కారణం అధికారుల









అలసత్వమా ? నేతల నిర్లక్ష్యమా ? విద్యాబోధన చేసే ఉపాధ్యాయుల విద్యాభోధనపై నమ్మకం కలగకనా ? లాంటి అనేక కారణాలు తెలియడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు విద్యాబోధన చేస్తేనే అందుతాయన్న మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందన్న నమ్మకాన్ని తల్లిదండ్రులు అవగాహన కలిగించేందుకు జిల్లా విద్యాశాఖ, ఇతర ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో అవగాహన, సమావేశాలు నిర్వహించి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బాధ్యులను కఠినంగా శిక్షించాలి

*నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త*

వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తు ఆర్థిక అవసరాల నిమిత్తం తమ భూములను కౌలుకు ఇచ్చి అక్కడే వెట్టి చాకిరి చేస్తున్న వారిపై అత్యాచారాలు, అరాచకాలు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించి మరెవరు ఆ ఆలోచన కూడా చేయకుండా ఉండేవిధంగా బుద్ధి చెప్పాలని కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి డిమాండ్ చేశారు.చెంచు మహిళ సామూహిక అత్యాచారం, మానంలో డీజిల్ పోసి కాల్చి చంపిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండిస్తూ విలేకరులతో మాట్లాడారు,నాగరికతకు కూతవేటు దూరంలో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలిచింతలపల్లి గ్రామంలో అమాయకులైన ఆదివాసీలు దాదాపు నాలుగైదు వేల మంది ఉన్నారని.వారి అవసరాలను గుర్తించి బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న బండి వెంకటేశ్ మరియు అతనికి సహకరిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, అన్యాయం అని ఎదురిస్తే ఇంతటి ఘాతుకానికి పాల్పడతారా అని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు.కాట్రాజు ఈశ్వరమ్మ కూలి డబ్బులు పెంచాలని అడిగినందుకు చిత్రిమింసలు పెట్టి ఆమెను అతి క్రూరంగా చంపడం విషాదకరమైన సంఘటన అని , అందుకు బాధ్యులపై కేసు నమోదు చేసి నిర్భంధించాలని, తగిన శాస్తి చేయాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి




*నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త*

బొగ్గు బ్లాకులను సింగరేణి కి కేటాయించకుండా వాటిని వేలం వేయడం సరైనది కాదని సిపిఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరిలు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సొంత రాష్ట్రం నుండి మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తెలంగాణకు అన్యాయం చేసినట్టేనని, అందులోనూ ఉప ముఖ్యమంత్రి భట్టి వేలంపాట కార్యక్రమంలో పాల్గొనడం మరింత ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.ఒక వైపు బ్లాకులను వేలం వేస్తూనే మరోవైపు సింగరేణిని ప్రైవేటీఇంచబోమని కిషన్ రెడ్డి బుకాయిస్తున్నారని పేర్కొన్నారు.వెంటనే వేలంపాటను రద్దు చేసి రాష్ట్రంలో బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణతో కార్మికులకు ఉరితాడు వేసినట్లవుతుందని , దీంతో సింగరేణి నష్టాల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ డిమాండ్ తీర్చకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అందులో కవులు కళాకారులు పాల్గొనాలని అన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి నాగరాజు, దండు శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ 8వ అధ్యక్షుడిగా భీమిశెట్టి భాస్కర రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ 2024-25 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ స్థాపించిన 74 సంవత్సరాలలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారి యొక్క సేవలు గుర్తింపు పొందడం జరిగిందని, వారు పేదల అభ్యున్నతి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి ప్రశంసలు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు భీమిశెట్టి భాస్కర రావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి, క్లబ్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తానని, అఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఎల్‌సిఐఎఫ్ కో ఆర్డినేటర్, క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ బండా బాబు రావు, డిస్టిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వాలెట్ శ్రీనవాస్, క్యాబినేట్ ట్రెజరర్ ఇరుకుల ఆనంద్, డిస్టిక్ట జాయింట్ సెక్రటరీ జయప్రకాష్ చావుడా, జైపాల్ రెడ్డి, డిస్టిక్ట్ గ్లోబ్ సర్వీస్ కో ఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్, డిస్టిక్ట్ జిఈటి సేగంటి నరేష్, రీజన్ చైర్మన్ డెసిగ్నేటెడ్ సంపత్ రావు, జోన్ చైర్ పర్సన్ రేకులపల్లి సుష్మ, బత్తుల రమేష్, గుజ్జుల కుమార్, ఆనంద్, తడుపునూరు శ్రీనివాస్, చంద్రగిరి వంశీరాజ్, ఇతర సభ్యులు లైశెట్టి బిక్షపతి, పిట్ట వెంకటేష్, సయ్యద్ అలీఫ్ తదితరులున్నారు.

# రాజకీయంగా ఎదుర్కొలేకనే సహకార సంఘం రద్దు

### భే షరతుగా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి : మాజీ చైర్మన్ చింతల

*చౌటుప్పల్, జూన్ 23 ప్రభాతవార్త*

చౌటుప్పల్ సహకార సంఘం చైర్మన్‌గా చింతల దామోదర్‌రెడ్డితో పాటు డైరెక్టర్లును అక్రమంగా సస్పెన్షన్ చేస్తూ దొడ్డి దారిలో కాంగ్రెస్ డైరెక్టర్‌ను చైర్మన్‌గా చేయడంను నిరసిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సింగిల్‌విండో కార్యాలయం ముందు సింగిల్‌విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, డైరెక్టర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామొదర్‌రెడ్డి మాట్లాడుతూ తనను రాజకీయంగా ఎదుర్కొలేకనే ఎలాంటి తప్పు చేయని తన పాలకవర్గంను దొడ్డి దారిన సస్పెన్షన్ చేయడం దారుణమన్నారు. జిల్లా సహకార అధికారి అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ తాము చేసిన తప్పేంటని అడిగితే కాంగ్రెస్ పార్టీలోకి రావాలని తమపై ఒత్తిడి తీసుకువచా ్చడన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘం సర్వసభ్య సమావేశాలను నిర్వహించలేదని, మార్చిలో ఎన్నికల కోడ్ ఉన్నందున జూన్ 8వ తేదీన సుమారు 800 మందితో జనరల్ బాడీ సమావేశం నిర్వహించామన్నారు. ఎలాంటి విచారణ చేయకుండానే, నోటీసులు జారీ చేయకుండానే తమ పాలకవర్గంను రద్దు చేస్తూద జిల్లాలో సహకార సంఘాలను బ్రస్టు పట్టిస్తు_న్నారన్నారు. ఎలాంటి తప్పు చేయని తమను సస్పెన్షన్ చేసిన డిసిఓ తమ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్లు దుబ్బాక శశిధర్‌రెడ్డి, దొడ్డి శ్రీశైలం, పబ్బతి వెంకటేశం, దౌడి బాలరాజు, పాంగోతు సూర, గుండెబోయిన రూపమ్మ, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కృష్ణ, గుండెబోయిన వెంకటేశం, దయాకర్‌చారి, ఊడుగు మల్లేశం, ఉప్పు కృష్ణ, కొత్త పర్వతాలు, సుర్కంటి రాంరెడ్డి, తూర్పునూరి మల్లేశం, పర్నె శ్రీధర్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, విజయ్, వరగంటి రాజు, లక్ష్మయ్య, శాగ మల్లారెడ్డి, పపన్, శ్రీకాంత్, ఆంజనేయులు, బాతరాజు మహేష్, లింగస్వామి, శంకర్‌రెడ్డి, యాదయ్య, జనార్ధన్‌రెడ్డి, రమేష్, ఆకాష్‌రెడ్డి, గణేష్, సుందర్, వరుణ్, నాగరాజు తదితరులున్నారు.

## ఘనంగా బలిదాన్ దివాస్ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 23 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని బలిదాన్ దివాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ మాట్లాతడుతూ బిజెపి మూల సిద్ధాంతాలు గల భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా॥శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ భారత రాజ్యాంగ పరిషత్‌లో దేశ వ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి ప్రతినిధులను తీసుకని కమిటీని ఏర్పాటు చేశారన్నారు. అందులో అఖిల భారత షెడ్యూల్ కులాల ప్రతినిధిగా డా॥బిఆర్.అంబేద్కర్‌ను, అఖిల భారత కార్మికుల సంఘం నుంచి బాబు జగ్జీవన్‌రావు, హిందూ మహా సభలు నుంచి ఎంఆర్.జయశంకర్‌తో పాటు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ప్రతినిధులుగా కొనసాగారన్నారు. భారత మొట్ట మొదటి పరిశ్రమల శాఖా మంత్రిగా డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బాధ్యతలు నిర్వహించారన్నారు. కాశ్మీర్‌లోని ఆర్టికల్ 370ని రద్దు చేయాలని, దేశంలో ఒకే జెండా, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం ఉండాలన్న ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్, నహీ చలేగా అంటూ సమైక్య భారత కోసం ముఖర్జీ బలంగా పోరాడి తన ప్రాణాలను సైతం వదిలాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయులు నందగిరి జగత్‌కుమార్, బండమీది కిరణ్, సంపతి సుధాకర్‌రెడ్డి, కట్కూరి లక్ష్మీ వెంకటేశం, రాపర్తి ప్రదీప్, జక్కర్తి నర్సింహా, సుర్వి వెంకటేశం, ఉష్కాగుల గిరిబాబు, గుండెపంగ భిక్షపతి, గంజి సునిల్, సుర్వి లింగస్వామి, గూడూరు మంజునాధ్‌రెడ్డి, సిలివేరు వెంకటేశం , చింతల గణేష్, గూని అశోక్, చాడ అంజయ్య, ఉప్పల నరేష్, సదరురపల్లి వెంకటేశం మారసాని సాయి, బద్దం శివ, గవ్వల శివప్రసాద్ తదితరులున్నారు.



## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 23 ప్రభాతవార్త*

జన సంఘ్ వ్యవస్థాపకుడు డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఆదివారం బిజెపి మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో తంగడపల్లి రోడ్డు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే ప్రజా ఏక్తా భారత్ నినాదంతో కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, ముఖర్జీ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తూ అమరులైన ముఖర్జీ ఆశయ సాధనే లక్ష్యంగా పాటుపడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, అశోక్, ధనుంజ య్య, ఐలయ్య, పాండు, కుమార్, అశోక్, జనార్ధన్, కంచర్ల వెంకట్‌రెడ్డి, ఎర్ర గణేష్, శేఖర్‌రెడ్డి, దుర్గయ్య, ప్రవీణ్, మొగిలయ్య, రాజశేఖర్, బాతరాజు లింగ స్వామి, గోశిక నరహరి తదితరులున్నారు.



## విద్యను వ్యాపారమయం చేయవద్దు

### యునివర్సల్ కిడ్జ్ స్కూల్ ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జూన్ 23 ప్రభాతవార్త*

విద్యను వ్యాపారమయం చేయవద్దని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 17వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ కిడ్జ్ స్కూల్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, బొడిగె బాలక్రిష్ణ, మాజీ ఎంపిపి చిక్కా నర్సిహా, చింతల సాయిలు, ఎజాస్, ఎండి. ఖలీల్, రాకేష్‌రెడ్డి, రాఘవేందర్, శ్రీశైలం, వీరమల్ల సత్తయ్య, అంజయ్య, పాఠశాల నిర్వాహకులు కానుగుల వెంటకయ్య, సత్యవతి తదితరులున్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*బీబీనగర్, జూన్ 23 ప్రభాతవార్త*



బీబీనగర్‌లో ఆదివారం జరగిన ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు దుర్మరణం చెందాడు. ఎస్ఐ ఎన్.రమేష్ తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీదేవిగూడెం చెందిన జిలకపల్లి ప్రవీణ్(27) స్థానిక మాంటిసోరి పాఠశాల బస్ డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. తన మోటార్ సైకిల్‌పై ఆదివారం మధ్యా హ ్నం సమయంలో బీబీనగర్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఎపి 39 టిఈ 2289 ట్యాంకర్ లారీ మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## నిర్మల పాఠశాలలో అత్మీయుల అపూర్వ కలయిక

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 23:*




హాలియా నిర్మల ఉన్నత పాఠశాల 2003-04 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. 20 ంవత్సరాల తరువాత అందరూ కలవడంతో ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని అనందంగా గడిపారు. ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంట్లతో బహుకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, సత్యనారాయణ, డొమినిక్, కమృద్దీన్, మేరీరాణి సిస్టర్, రాజశ్రీసిస్టర్, వెల్మ సిస్టర్, పూర్వ విద్యార్థులు బండి రమేష్, నరేష్, మధుకర్‌రెడ్డి, కొండల్, ప్రభాకర్, రవి, కరుణాకర్, భవాని, మానస, రమ్య, ధరణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుధాఘూతంలో గేదె మృతి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



విద్యుదాఘూతంలో గేదె మృతి చెందింది. ఆదివారం మండలంలోని వెల్దేవిలో రైతు పిల్లి వెంకన్నకు చెందిన గేదె మేత కోసం గ్రామ ముత్యాలమ్మ గుడి వద్దకు వెళ్లింది. మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వర్‌కై తగిలి విద్యుదాఘూతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. రూ.40వేల విలువైన గేదె మృతి చెందిందని, తనకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

*కేతేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన గోసుల వెంకన్నకు చెందిన పాడి గేదెలు మేత నిమిత్తం చిమట ఆంజనేయులు పొలంలోకి వెళ్ళగా అక్కడ వున్న విద్యుత్ నియంత్రిక వద్ద షాక్‌కు గురై మృతి చెందాయి. గోసులు వెంకన్నకు రూ. లక్షా ఇరవై వేల మేరకు నష్టం వచ్చిందని తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

*నడిగూడెం,జూన్23, ప్రభాతవార్త :*



భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెంలో బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. దేశానికి ఆయన చేసిన సేవ ఎనలేనిదన్నారు. జాతీయ వారీగా భారత జాతికి స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు ఎస్.కే.లతీఫ్, బండారు శోభారాణి, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మొగలగాని వీరన్నగౌడ్, ఉపేందర్, శ్రీను, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర

*నడిగూడెం,జూన్23, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం యాదవులు గంగమ్మ తల్లి జాతరను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహిస్తూ గంగమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా పడి పంటలు మంచిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సుఖసంతోషాలతో జీవితాన్నిగడపాలని కోరుకున్నారు. కోరిన కోరికలునెరవేరాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. పెద్ద ఎత్తున యాదవులు ఈ జాతరలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలి

*అనంతగిరి ప్రభాతవార్త:*

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మెలుగూరి గోపయ్య తెలిపారు. ఇటీవల అనంతగిరి గొండ్రియాల, కొత్తగూడెం గ్రామాలలో పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి నమూనాలు సేకరించి గడ్డిపల్లి కేవీకే సహకారంతో మట్టి పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేసిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో భూసారం పెరగాలంటే పచ్చి రొట్ట పంటలు సాగు చేసుకోవాలని, చెరువు మట్టి తోలుకోవాలని, పశువుల పెంట కూడా ఉపయోగించాలన్నారు. దీంతో భూసారం పెరగడంతో పాటు నాణ్యమైన పంట దిగుబడి వస్తుందన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నెల్లూరి వెంకటప్పయ్య, గుడిమెట్ల శ్రీనివాసరావు, వాడకొప్పుల గురుస్వామి పాల్గొన్నారు.



## పద్మావతిరెడ్డికు మంత్రి పదవి ఇవ్వాలి

*నడిగూడెం,జూన్23, ప్రభాతవార్త :*

కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ .. గత మూడు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధినే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. నీతి, నిజాయతీగా పనిచేస్తూ అభివృద్ధి పనులకు లక్షలాది రూపాయలు మంజూరు చేయిస్తూ కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు. మహిళ ఎమ్మెల్యేగా పద్మావ తిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం ప్రకటించారు. అన్ని గ్రామాల్లో రైతులతో సంబురాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీని వర్తింపజేయడంలో విఫలమైందని అన్నారు.



## రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం

*కోదాడ ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ విడతల వారీగా చేయడం వల్ల అవి వడ్డీకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. కోదాడ పీఏసీఎస్‌లో 2018 డిసెంబర్ 18 నుండి 2023 డిసెంబర్ 9 వరకు 2381 రైతులకు చెందిన రూ.11కోట్లు మాఫీ కానున్నాయని ఆయన తెలిపారు.

## ఏక కాలం రుణమాఫీ పట్ల హర్షం

*మునగాల ప్రభాతవార్త:*

ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఒక్కొక్కటిగా నెర వేరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. ఆయన వెంట కానర్ల కోటేశ్వరరావు, శ్రీనివారావు, హరిబాబు, శంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఆసరా

*నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త*



నిరుపేద విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవాసంస్థ అండగా ఉంటుందని ఆ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు.ఆదివారం మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక వెనుక బడిపోతున్నారని అటువంటి వారికి తమ సంస్థ ఎల్లవేళలా అండగా నిలిచి వీలైనంత సహాయం అందజేస్తామని అన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు యల్లాచారి, లింగస్వామి, రాజు, నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీపూర్ అధ్యక్షురాలిగా మ్యాకల లావణ్య

### కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



పాడి రైతుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ లక్ష్యమని కరీంనగర్ డెయిరీ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్ అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామ పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షురాలిగా మ్యాకల లావణ్య, డైరెక్టర్లు ఎడ్ల లక్ష్మీ, కాల్వ ఐశ్వర్య నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామంలోని పాడిరైతులు పాడి పరిశ్రమ, వ్యవ సాయం ద్వారా రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ఏడాది కాలంలో సుమారు 80లక్షల రూపాయలను విక్రయించడం జరిగిందన్నారు. పాడి రైతులు అభివృద్ధి కోసం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్య క్రమంలో లక్ష్మీపూర్ ఇంచార్జ్ బాబు, సూపర్‌వైజర్ జక్కుల కుమార స్వామి, సంస్థ కార్యదర్శి పాదం జయరాజు, డైరెక్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*




రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల పరిధిలోని రేణికుంట గ్రామంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు,రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పరికరాలను పంపిణీ చేసిన జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో స్కూల్ పిల్లలకు షటిల్ బ్యాట్లు, కాక్‌లు, క్రికెట్ బ్యాట్లు, క్రికెట్‌బాల్స్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవర్చుకోవాలని, దీంతో పిల్లల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల పట్ల ప్రోత్సహించాలన్నారు.

## నేడు ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి, ఎమ్మెల్యే వీరేశంల రాక

కట్టంగూర్, జూన్ 23,ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షలలో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు, ప్రతి పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు, మండలంలో 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసిటన్లు టిఎస్ యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు బి.రాంమోహన్, దేశపాక కృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. అదేవిధంగా వారితోపాటు ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, ఎంఈఓ మేక నాగయ్య, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ.అంజయ్య,కే.బద్రినారాయణ, శ్రీలత, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అతిథులుగా హాజరవుతున్నారని,మండల కమిటీ ఆఫీస్ బేరర్స్, మండల కమిటీ సభ్యులు, సీనియర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద కుటుంబానికి డిండి యువత చేయూత

డిండి, జూన్ 23,ప్రభాతవార్త



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ 22 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పాటైన విషయం విదితమే. ఇందులో భాగంగా డిండికి చెందిన నార లింగమ్మ మరణించటంతో ఆమె కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేశ్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, మల్లేష్, ఖయ్యుమ్, కొంపెల్లి వేణుగోపాల్, నూకం ఆంజనేయులు, శ్రీను, చింతపల్లి నరేష్, దుబ్బ రవి, గుర్రం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత, సమగ్రత సాధకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ

దేవరకొండ, జూన్ 23, ప్రభాతవార్త:



దేశ సమగ్రత కోసం సమైక్యత సాధనకు బలిదానం చేసిన మహనీయుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి నాయకులు కొనియాడారు. ఆయన వర్థంతి సందర్భంగా ఆదివారం పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యం లో పట్టణంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ 370 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఉద్యమించి జమ్మూ కాశ్మీర్‌లో అరెస్ట్ చేయబడి, జైల్లోనే బలిదానం కావడం జరిగిందన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ స్థాపించిన జన్ సంఘ్ నుంచి ఏర్పడిన బిజెపి 370 ఆర్టికల్ రద్దు చేసి శ్యామ్ ప్రసాద్ జీవితాశయం నెరవేర్చిందన్నారు. మోడీ ప్రభుత్వ వచ్చాక శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. ఆయన స్ఫూర్తితో బిజెపి నాయకులు, కార్యకర్తలు దేశం కోసం పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, బిజెపి జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటేష్, గంప పనికుమార్, అర్థం రమేష్, కాసుల శంకరయ్య, గంజి హరి, బెల్దే మాధవి, వలసాని వెంకటేష్, శేఖర్‌రెడ్డి, గడ్డ శివ, పున్న వెంకటేష్, అప్పం అజయ్, గుండాల ఆంజనేయులు, శ్రీను, రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కట్టంగూర్, జూన్ 23,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆదర్శ గురుకుల విద్యాలయంనకు చెందిన పూర్వవిద్యార్థులు 2005-06బ్యాచ్‌నకు చెందిన వారు ఆదివారం స్థానిక బి.యన్.గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల గత స్మృతులను నెమం వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ కొంక ప్రవీణ్, కరస్పాండెంట్ బుడిగె సైదులు, ఉపాధ్యాయులు యర్కల సైదులుగౌడ్, వీరస్వామి, బాల్నె అరుణ, సఫియా, కానుగు విజయ, నాగమణి విద్యార్థులు ఐతగోని రాజుగౌడ్, వెల్మకంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతికి దైద సంతాపం

కట్టంగూర్, జూన్ 23,ప్రభాతవార్త



మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త బండారు యాదయ్య మృతిచెందడంతో టిపిసిసి నాయకులు దైద రవీందర్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్, పామనగుండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు కనుకల వెంకటరెడ్డి, బండారు కృష్ణ ,భీమనబోయిన వీరయ్య, బండారు ఎల్లయ్య, బండారు యాదయ్య, బండారు చంద్రు, బండారు నరసింహ, బండారు కుమార్, బండారు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## మరో చిన్నారికి విద్యా ఫౌండేషన్ చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతిచెందగా ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతోవిద్యా ఫౌండేషన్ ఆ కుటుంబానికి చేయూతనందించి ఆ చిన్నారని విద్యా భవిష్యత్తుకు మేమున్నామని భరోసా కల్పించింది.ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 1వ వార్డుకు చెందిన బీనవేనిఅంజి గత మూడు సంవత్సరాల క్రిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతితో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఆయనకు ఐదు సంవత్సరాల చిన్న కూతురు తల్లి నానమ్మల వద్ద ఉంటుంది. వారు విద్యా ఫౌండేషన్‌ను సంప్రదించడంతో ఆమే చదువు పూర్తి అయ్యేంతవరకు విద్య ఫౌండేషన్ ముందుకు వచ్చింది.దాతల సహకారంతో తమ ఫౌండేషన్ ఆద్వర్యం లో చదువుకు ఆపన్న హస్తం అందిస్తామని విద్యా ఫౌండేషన్ చైర్మెన్ పచ్చునూరి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కటుకం నారాయణ, దాసరి మునిందర్, పైడమహేష్, వల్లాల జగన్, మహేశుని మల్లేశం, బొద్దుల వెంకటేశం, ఫౌండేషన్ దాతలు కొంజర్ల రవి, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.




## సమాచార హక్కు సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా జీడిమడ్ల బాబు

నలగొండ అర్బన్ ప్రభాతవార్త:



సమాచార హక్కు సాధన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా జీడిమట్ల బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పీఆర్టియు భవన్‌లో సమాచార హక్కు సాధన సమితి జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా జీడిమడ్ల బాబు, ఉపాధనక్షులుగా ఎర్రం పాపిరెడ్డి, ఇరుగంటి ఎల్లేష్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ రమేష్ నాయక్, కార్యదర్శులుగా బోయ లింగస్వామి, బిపంగి శంకర్ తదితరులను ఎన్నుకున్నారు. రాబోవు రోజుల్లో సమాచార హక్కు చట్టం బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వంటేపాక అనిల్, జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ నజీర్, నియోజకవర్గ అధ్యక్షులు అభిలాష్ పెరిక, దిలీప్, ప్రవీణ్ హరికృష్ణ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పాల సంఘం డైరెక్టర్లు

నలగొండ అర్బన్ ప్రభాతవార్త:



నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన పాల సంఘం డైరెక్టర్లు కోట్ల కరుణాకర్ రెడ్డి, కోట్ల లక్ష్మారెడ్డి, ఎర్రమద నర్సిరెడ్డిలు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆదివారం నల్లగొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పెండం అరుణ రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీల చేరిన వారికి మంత్రి కోమటిరెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు, పార్టీ నాయకులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

వేములవాడ, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామకృష్ణకు ఇటీవల గుండెకు 3స్టంట్లు పడటంతో ఆయనను ఆదివారం హైదరాబాద్‌లోని నివాసంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కలిసి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి దయ వల్ల అంతా మంచే జరుగుతుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట భాజాపా రాష్ట్ర నాయకులున్నారు.

# మీడియా వాస్తవాలు రాయాలి

## -కేయూ దూరవిద్యాకేంద్రం

## డైరెక్టర్ ప్రొ.రామచంద్రం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :

ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కేయూ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ.వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022-24 విద్యాసంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కేయూ జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ప్రొ.వల్లాలి రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు సమాజంలో చోటుచేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్లుగా రాయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌తోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్‌తో పాటు దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేవాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డ్ చేయడంతోపాటు ఎడిటింగ్ చేయడంతోపాటు మీడియాలో వచ్చే




వార్తలను కూడా రికార్డ్ చేసి ఎడిటింగ్ చేసినటువంటి ప్రక్రియలో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ఈ దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాలను ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పనిచేయాలని ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని, కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టుకథల వార్తలు రాస్తున్నాయని నిశితంగా విమర్శించారు. జర్నలిజం కోర్సు ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజంపట్ల జర్నలిస్టుల నిశిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యునికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతీ సంవత్సరం 15మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ లభిస్తుందని, కేయూ జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ తెలిపారు. రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయ న్నారు. దూరవిద్యాకేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్, ల్యాబ్, గ్రంథాలయంలను జర్నలిజం రెగ్యులర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగని మల్లేశ్వర్ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.రామచంద్రంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహరాములు, డాక్టర్ డి.శ్రీకాంత్‌యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్య కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస, శివకృష్ణ, అన్నపూర్ణతోపాటు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# డీసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా ఐక్యవేదిక నాయకులు

జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :



జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను జనగామ జిల్లా బంజార ఐక్యవేదిక నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్‌కు స్వాగత సుమాంజలులు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక బంజార ప్రజల ఇబ్బందుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అమాయక గిరిజనులపట్ల సూచనలు, సలహాలు అందించాలని, జాతి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోతు అనిత, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అజ్మీరా స్వామినాయక్, భిక్షపతి నాయక్, మిట్యానాయక్, కాలురాం నాయక్, రవినాయక్, శంకర్‌నాయక్, మూర్తి, జితేందర్, కీమ్లా నాయక్, లక్ష్మణ్‌నాయక్, ఉద్యోగ నాయకులు కిషన్, హరిలాల్,వీర్యానాయక్, బిక్కునాయక్,లాల్యా నాయక్, రవి, భీకోజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ 71ఏళ్ల క్రితం ఈరోజు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ నిర్బంధంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్నుమూశారని, ప్రతిపక్ష నాయకుడిగా జమ్మూకాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్‌చేస్తూ 1950లో ఆయన ఇచ్చిన ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నినాదం దేశాన్ని తట్టిలేపిందని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, బీజేవైఎం నాయకుడు పెద్దబోయిన రాజు, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలక వర్గానికి ఘన సన్మానం

తరిగొప్పుల, జూన్ 23 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని మరియపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామానికి చేసిన సేవలను గుర్తించి ఆగపే బాప్టిస్ట్ చర్చి ఫౌండరన ఏనుగుల చిరంజీవి, సంఘం కార్యశోధకుల ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ బీరెడ్డి జార్జిరెడ్డిని ఉపసర్పంచ్ చాట్ల జోసెఫ్, పాలక వర్గ సభ్యులను, గ్రామకార్యదర్శి ఆమనగంటి మహేందర్‌ను ఆదివారం శాలువా లతో సన్మానించారు. కార్యక్రమంలో ఆగపే ఇంటర్ ఫేత్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె.ఎం.జాన్, సభయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సామాజిక సేవలో నిత్య కృషివలుడైన కెఎం.జాన్ చేసిన సేవలకు గుర్తుగా మరియ పురం గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ పాలక వర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది అందరు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించాలి

## -టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించి ఎస్జీటీలకు న్యాయంచేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ (పీఎస్‌హెచ్‌ఎం) పోస్టులు మంజూరు చేయకుండా మాట తప్పారని, ప్రస్తుత ప్రభుత్వమైనా అట్టి పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జీటీలకు పదోన్నతి ఇచ్చి భర్తీ చేయాలన్నారు. విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రాథమిక స్థాయిలో విద్యసరిగ్గా అందితేనే ఆ విద్యార్థి భవిష్యత్‌లో రాణిస్తాడని, దాని కొరకు ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, ప్రతీ తరగతికి ఉపాధ్యాయుడు చొప్పున స్టాఫ్ ప్యాటర్న్ ఉండాలని అన్నారు. అందువల్ల గత ప్రభుత్వం హామీ ఇచ్చినవిధంగా పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి పీఎస్‌హెచ్‌ఎం అర్హతల విషయంలో ఎన్‌సీటీఈ విధించిన నిబంధనలను సవరించి డీఈడీ, బీఈడీ అర్హతలు కలిగిన ఎస్జీటీలకు కామన్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో ప్రమోషన్ పొంది విధులలో చేరిన వారి ఖాళీలను గుర్తించి మిగిలిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా భర్తీ చేసి పాఠశాలల్లో ఖాళీలు లేకుండా చూడాలని, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని గాడిన పెట్టాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించిన సింగపురం ఇందిర

రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆర్‌వీఎస్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా జిల్లాలోనే మొదటిసారిగా అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ఆదివారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పార్లర్‌లో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన మిషన్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ నేటి తరం మహిళలు తమ సౌందర్యంపట్ల ఎంతో ఉపయోగకరంగా భావించే ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు,గాదె మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బానోతురంగమ్మ, బిక్కునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవి, నాయకులు మినుముల వెంకటరెడ్డి, మహ్మద్ రషీద్, శ్రవణ్, కొయ్యడ మల్లేశ్, రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల బీజేపీ కార్యాలయంలో జన సంఘ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల అధనయక్షులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, శాతాపురం మాజీసర్పంచ్ దేవరాజ్, వల్మిడి మాజీ దేవస్థానం డైరెక్టర్ పిట్టల సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు సీనియర్ సిటిజెన్ల బదిలీ వీడ్కోలు సన్మానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బదిలీపై వెళ్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషకు,ములుగు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి బదిలీపై వెళ్లిన జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) టిఎస్ దివాకర్‌లకు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ల,పెన్షనర్స్ అసోసియేషన్ల జిల్లా శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.శనివారం రాత్రి సుమంగళి గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సన్మాన మహోత్సవంలో ఆయా అసోసియేషన్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఒక సంవత్సరం 4 మాసాలు మాత్రమే జిల్లా కలెక్టర్ పనిచేసిన షేక్ యాస్మిన్ భాష ఆదర్శ ప్రజా కలెక్టర్‌గా ప్రజలు మన్ననలు పొందారన్నారు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక ఓటింగ్ శాతం పెంచారని,వయోవృద్ధుల చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు.బవిష్యత్తులో షేక్ యాస్మిన్‌భాష రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించబడాలని దేవుణ్ణి కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యాక్షుడు పిసి హన్మంతరెడ్డి,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,పెన్షనర్ల జిల్లా ప్రదాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాద్యాక్షుడు ఎండి యాకూబ్,మహిళా కార్యదర్శి కరుణ,సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్ల జిల్లా ప్రతినిదులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను సన్మానించిన జగిత్యాల టిఎన్జీవోలు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన షేక్ యాస్మిన్ భాషను,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్‌ను జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.స్థానిక సుమంగళి గార్డెన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ మాట్లాడుతూ ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా మెదలుతూ వారికి ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేవారని తెలుపుతూ వారికి టిఎన్జీవోల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బుడుమజ్జి సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ మాట్లాడుతూ జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచడంలో టిఎన్జీవోల సేవలు మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీంధర్, రాజేంధర్, సుగుణాకర్, మధుకర్, మహమూద్, సురేంధర్‌నాయక్, మమత, పవిత్ర, ఖాజీం, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామిని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రూ.2లక్షల రుణమాఫీతో రైతుల్లో సంతోషం - కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి రూ. 2లక్షల రుణమాఫీని అధికారంలోకి వచ్చిన 6నెలల్లో నేరవేర్చిందని మేనిఫెస్టో కమిటి చైర్మన్ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు చొరవతో రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత వ్ం రూ. 2లక్షల రుణమాపీ చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం పట్ల రాష్ట్రంలోని రైతు కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో ఆయన పాల్గొని పటాకలుపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందలతో బాధపడుతున్న రైతులకు రూ2లక్షల రుణమాపీ వారికుంటుంబాల్లో ఎంతో సంతోషం నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత వ్ం రైతు పక్షపాత ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులను కాపాడుకుంటుందన్నారు. ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చేసిన వెంటనే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సదానందం, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లో కార్యదర్శులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, ఎస్సీసెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, బిసిసెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఒలింఫిక్స్ దినోత్సవం

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ఒలింఫిక్స్ డే సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో ఒలింఫిక్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం వివేకానంద విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా శాస్త్రీ విగ్రహం వరకు ప్రధాన రహదారుల మీదుగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి సుంచు అశోక్ మాట్లాడుతూ ఒలింఫిక్స్ డే సందర్భంగా ప్రపంచ దేశాలు కూడా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, మన భారత దేశంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతైనా అవసరం అని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల విద్యార్థులను క్రీడలపై దృష్టి సారించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల తల్లిదండ్రులు అందరూ కూడా ఆలోచించి క్రీడారంగం పట్ల దృష్టి సారిస్తే విద్యార్థులు చిన్నతనము నుండి క్రీడలలో శారీరక దృఢత్వం పెరుగుతుందని, మానసిక ఉల్లాసంగా విద్యార్థులు చక్కటి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు రాందాస్, కార్తీక్, ఫిజికల్ డైరెక్టర్ రవీందర్, మాజీ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్‌రెడ్డి : అలుగుబెల్లి

**కేతేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:**

రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ చెప్పిన ప్రకారం తెలంగాణ రైతాంగానికి ఒకేసారి రుణ విముక్తి కల్పిస్తామని క్యాబినెట్ సమావేశంలో తెలియజేసినందుకు రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి తెలియ జేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు, రైతుల కొరకు మాట ఇస్తే అది శిలా శాసనం, భద్రాచల సీతారాముల స్వామి సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని చేసి చూపించే నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ళలో చేయలేని రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. రైతుల కొరకు 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9వరకు ఉన్న రుణమాఫీ మొత్తం రూ. 31వేల కోట్లు చేయటం తెలంగాణ చరిత్రలో బంగారు అక్షరాలతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేరు స్థిరస్థాయిగా నిలిచిపోతుందని పత్రికా సమావేశంలో తెలియజేసినారు.



# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

**కేతేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వూర రామనారాయణ (80) శనివారము గుండెపోటుతో మరణించారు. రామనారాయణకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కూతురు కలమ్మ, చిన్న కూతురు సుజాత రామ్ నారాయణకు కొడుకులు లేకపోవడంతో పెద్ద కుమార్తె కలమ్మ తలకొరివి పెట్టింది.

# ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**చిట్యాల రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:**



జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కశ్మీర్ విషయంలో ముఖర్జీ దేశంలో ఒకటే జెండా ఒక్కరే ప్రధాని ఒకటే శాసనం ఉండాలని కృషి చేశారని గుర్తుచేశారని ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గరిషె నరేష్, బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి, నీల నరసింహ, సిందం లింగస్వామి, కళ్లెం రమేష్, రెడపాక రాజశేఖర్, బండ నవీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతుకు దక్కని మద్దతు

మొదటి పేజీ తరువాయి

రైతు కమిటీల సిఫారసుల ప్రకారం సాగుకు సిద్ధమయ్యారు. రైతు కమిటీల సిఫారసుల ప్రకారం సాగుకు చేసే ఖర్చుకు అదనంగా మరో 50 శాతం కలిపి ధర ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. ఆయా పంటలకు రూ.117 నుంచి రూ.983 వరకు ధరలు పెరిగాయి. పత్తికి గతంలో రూ.7,020 ఉండగా నేడు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో రూ.7,521 చేరింది. రూ.2,183 ఉండగా నేడు రూ.2,300, రూ.117 మద్దతు ధర ఉంది. ఈ ఏడాదైనా పత్తికి క్వింటాల్‌కు రూ.8వేలు, వరికి రూ.3వేలు వరకు చెల్లించాలని పలు రైతుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

### గత ఏడాది రూ.143 పెంపు.. ఈ ఏడాది రూ.117తోనే సరి...

కేంద్ర ప్రభుత్వం వరి పంటకు తాజాగా ప్రకటించిన మద్దతు ధర మరోసారి అన్నదాతకు నిరాశనే మిగిల్చింది. వరి క్వింటాలుకు తాజా ఖరీఫ్ సీజన్‌కు గత ఏడాదికంటే కేవలం రూ.117 పెంచింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన ధరల ప్రకారం కామన్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, ఏ గ్రేడ్ రకం క్వింటాలు రూ.2320లు వరి పండించే రైతులకు దక్కనుంది. గత ఏడాది క్వింటాలుపై రూ.143 పెంచిన కేంద్రం ప్రభుత్వం, ఈ ఏడాది మాత్రం రూ.117 మాత్రమే పెంచి మమ అనిపించింది. ఒక పక్క కేంద్రం వరికి క్వింటాలుకు రూ.117 మద్దతు ధర పెంచగా, ఇదే సమయంలో వరి విత్తనాల బస్తా ధర రూ.35 నుంచి రూ.120 వరకు పెరగడం రైతులను అసంతృప్తికి గురిచేస్తోంది. ప్రతి ఏటా కూలీలు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగి సాగు పెట్టుబడి భారీగా పెరుగుతున్నా, కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు మాత్రం నిరాశను కలిగిస్తుండడంతో అన్నదాతలు మద్దతు ధరపై పెదవి విరుస్తున్నారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం వరి పండించే రైతులకు కనీసం పెట్టుబడి డబ్బులు కూడా రావని అంటున్నారు. వరి సాగుకు సంబంధించి గతంలో పోల్చి చూస్తే పెట్టుబడులు రెట్టింపయ్యాయి. వరి విత్తనాల దగ్గర నుంచి అన్ని రకాల ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయానికి ఉపయోగించే యంత్రాలకు అయ్యే ఖర్చులతో పాటు కూలీల ఖర్చులు కలిపి వరి సాగుకు అయ్యే పెట్టుబడి వేల రూపాయల్లో పెరిగిపోతుంది. ప్రభుత్వం పదేళ్లలో వరికి పెంచిన మద్దతు ధర క్వింటాలుపై కేవలం రూ.890 ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సాగు ఖర్చులకు మద్దతు ధరకు మధ్య ఈ స్థాయిలో వ్యత్యాసం భారీగా ఉండడంతో వరి సాగు తమకు భారంగా మారిపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పెరిగిపోయిన పెట్టుబడితో.. సాగు భారం

యూరియా బస్తా మినహా ఇతర ఎరువుల కాంప్లెక్స్ ధరలు కానీ, పురుగుమందుల ధరలు కానీ అన్ని కొంతకాలంగా పెరుగుతూ వస్తున్నాయి. డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ధరలు కూడా అటు ఇటుగా పెరుగుతూనే ఉన్నాయి. ఉపాధి పథకం వల్ల గ్రామాల్లో కూలి రేట్లు కూడా బాగా పెరిగిపోయి కూలీలు అందుబాటులో లేకుండా పోతున్నారు. అలాగే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వరి విత్తనాల ధరలు కూడా బస్తాకు రూ.35 నుంచి రూ.120ల వరకు పెరిగింది. ఆర్‌జేఎల్ బస్తాపై గత ఏడాది కంటే రూ.120 అదనంగా పెరిగింది. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ధరలు, కూలీల ఖర్చు, వ్యవసాయ యంత్రాల ధరలు, ఇంధన ధరలు రెట్టింపు అయ్యాయి. వివిధ రకాల పంట సాగుకు పెట్టుబడులు వేలకు వేలు పెరుగుతూ వస్తున్నాయి. పత్తి పంటకు ఎకరాకు రూ.43వేల వరకు, వరి, పంటలకు రూ.30వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు. సాగుకు సకాలంలో బ్యాంకు రుణాలు అందక అప్పు చేసి వేలల్లో నష్టపోతున్నారు. కనీసం కొద్దిపాటి దిగుబడి వచ్చినా పంటలకు ప్రభుత్వాలు మద్దతు ధరలతో రైతుకు అండగా నిలవడం లేదు. జిల్లాలో 5.42 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులు, మరో 55 వేల మంది కౌలు రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. 70 శాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈ ఏడాదైనా దిగుబడి వచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలు లభిస్తాయని ఆశించిన రైతులకు మరోసారి నిరాశే ఎదురైంది. రెండేళ్లలో పెరిగిన ధరలు పత్తి సాగుకు రూ.35,000 నుంచి రూ.43,000 వరికి రూ.25,000 నుంచి రూ.32,000 వరకు పెట్టుబడి పెడుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. పెట్టుబడి ఖర్చులతో పోల్చుకుంటే మద్దతు ధరలు ఏమాత్రం సరిపోవని పేర్కొంటున్నారు. గతంలో దుక్కి దున్నడానికి ట్రాక్టర్‌ను గంటకు రూ.700 ఉండగా పెరిగిన డీజిల్ ధరలతో ప్రస్తుతం రూ.1000, ఒక మనిషి కూలి రూ.400 ఉండగా ఇప్పుడు రూ.600 తీసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు పెరిగాయి. వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల బెడద లేకపోతే ఎకరానికి 18 నుంచి 20 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. ప్రస్తుత ఖర్చులతో సరిచేస్తూ వరిసాగుకు అయ్యే పెట్టుబడి చేతికి అందే పరిస్థితి కనిపించకపోవడంతో వరి పండించే అన్నదాతలు సరుగుడు వంటి ఇతర ప్రత్యామ్నాయ పంటల వైపు, వలస కూలీలుగా మారిపోతున్నారు. పెరిగిన ధరలు(రూ.లలో) క్వింటాల్‌కు......

### పంట గతేడాది ఈ ఏడాది పెరిగింది ఇలా...

పత్తికి గతంలో రూ.7,020 ఉండగా నేడు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో రూ.7,521 రూ.501 మద్దతు ధర వచ్చింది. వరి(ఏ గ్రేడ్ రకం) గతంలో రూ.2,183 ఉండగా నేడు రూ.2,300 రూ.117 మద్దతు ధర ఉంది. కందికి రూ.7,000 గతంలో ఉండగా, నేడు పెరిగిన మద్దతు ధరతో రూ.7,550 రూ.550 కేంద్ర నూతనంగా ప్రకటించింది. పెసరకూ గతంలో రూ.8,558 మద్దతు ధర ప్రకటించడంతో నేడు రూ.8,682, రూ.124 కేంద్రం నూతనంగా ప్రకటించింది. నువ్వులు గతంలో రూ.8,365 ఉండగా నేడు రూ.9,267 ఉంది. రూ.632 మద్దతు ధర వచ్చింది. మొక్కజొన్నకు గతంలో రూ.2090 ఉండగా నేడు రూ.2,225 కేంద్రం ప్రకటించిన మద్దతుతో రూ.135కి పెరిగింది. వేరుశనగకు గతంలో ఉన్న ధర రూ.6,377, ఉండగా నేడు రూ.6,783 కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో రూ.406కి పెరిగింది. జొన్నకు గతంలో రూ.3,225 ఉండగా కేంద్రం నేడు ప్రకటించిన ధరతో రూ.3,416 రూ.191 మద్దతు ధర పెరిగింది. మినుములకు గతంలో రూ.6,950 ఉండగా కేంద్రం ప్రకటించచిన ధరతో రూ.7,400 కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో రూ.450కి పెరిగింది. పొద్దు తిరుగుడుకు గతంలో రూ.6,760 ఉండగా కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో నేడు రూ.7,400 ఉండగా, రూ.450 కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

**ఈ ధరలు నిరాశే :**

**తండు నరేష్ గౌడ్**



కాంచనపల్లి గతంలో కూలీకి రూ.400 ఇస్తే ఇచ్చేటోళ్లు, ఇప్పుడు రూ.700 ఇస్తే గానీ రావడం లేదు. విత్తనాలు, ఎరువుల ధరలు బాగా పెరిగిపోయాయి. పది ఇరువై పెంచుతున్నరు. వేలకు వేలు పంటకు ఖర్చు అయితంది. గీ ధరలు గిట్టుబాటు కావు.

**రూ.8వేలు ఉంటదనుకున్నా.. : జోగు రమేష్ రైతు, కస్తాల**



పత్తి సాగుకు ఏటికేటా వేలకు వేలు పెట్టుబడి పెరిగిపోతోంది. మద్దతు ధర ఏదో నామ్‌కే వాస్తే అన్నట్లు రూ.100, రూ.200 పెంచుతున్నారు. కూలీల ఖర్చు, ట్రాక్టర్‌కు డీజిల్ ధరలు పెరిగాయి. ఈ ఏడాది రూ.8వేలు పైన ఉంటుందని అనుకున్నా కానీ రూ.200 పెంచిండ్రు. ఇప్పటికైనా పునరాలోచించి ధరలు పెంచాలి.

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు


### రెట్టింపైన కూరగాయల ధరలు
### పేద, మధ్య తరగతి ప్రజలు
### కూరగాయలు కొనలేని దుస్తితి



**నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త :** కూరగాయల ధరలు ఊహించని విధంగా ఒకేసారి ఆకాశన్నంటి భగ్గుమనడంతో పేద, మధ్య తరగతి ప్రజలు కూరగాయలు కొనలేని దుస్థితి నెలకొంది. స్థానికంగా కూరగాయల పంటలు సాగు లేకపోవడం, ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవడంతో అధిక ధరలు పెరిగాయని కూరగాయల వా ్యపారులు పేర్కొంటునా ్నరు. కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో తాము కూడా కొని వ్యాపారం చేసుకోలేకపోతున్నామని పెట్టు బడి పెరిగి లాభాలు సైతం తగ్గిపోతున్నాయని, విక్రయానికి తెచ్చిన కూరగాయలు మిగిలిపోతే భారీ నష్టం వాటిల్లుతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో రూ.100లు పైనే విక్రయించాల్సి వస్తుందని తెలిపారు. గతంలో బెండకాయలు కిలో రూ.60 ఉండగా ప్రస్తుతం రూ.120లు, టమాట రూ.40లు ఉండగా నేడు రూ.100లు, గోకరకాయ రూ.60 ఉండగా రూ.100లు, వంకాయలు రూ.40 ఉండగా రూ.80లు, దోసకాయలు రూ.40 ఉండగా నేడు రూ.80లు, ఆలుగడ్డ రూ.40 ఉండ గా నేడు రూ.60లు, దొండకాయ రూ.30 ఉండగా నేడు రూ.60లు, బెండకాయ రూ.30లు ఉండగా నేడు రూ.60లకు విక్రయిస్తున్నారు. గతంలో ఎన్నడు లేనివిదంగా కూరగాయల ధరలు పెరగడంతో కూలీలు, చిల్లర ప్యాపారులు, నిరుపేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. తమ ఆదాయంలో ఎక్కువ శాతం కూరగాయలకే వెచ్చించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా లభించే గృహాల్లో వేసిన ఆకుకూరలతోనే బోజనం చేయవలసిన ప రిస్థితి నెలకొందని పలువురు గృహస్తులు ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం గమనించి కూరగాయలు ధరలు తగ్గే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో...

# ఫీజులెక్కువ చదువులు తక్కువ



- కనీస వసతులు లేని పాఠశాలలు
- వేలల్లో ఫీజులు, పుస్తకాలు, ఇతర మెటీరియల్స్ అమ్ముతూ దోపిడి
- అర్హత లేని టీచర్ల బోధన
- పర్యవేక్షణ పట్టని విద్యాధికారులు





**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 23 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల ఫీజుల దోపిడి ఇష్టం వచ్చినట్లుగా మారింది. ఈ పాఠశాలల్లో ఫీజులెక్కువ..చదువులు తక్కువ అన్న చందంగా విద్య బోధన మారింది. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దశాబ్దకాలంగా విపరీతంగా వెలిసి రకరకాల పేర్లతో ముందుకొస్తూ ప్రచారాలు చేస్తూ తమ వద్ద విద్య కోసం వచ్చినా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ అక్రమార్జన చేస్తున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. నియోజకవర్గంలోని హుజూర్‌నగర్‌లో 12, మేళ్లచెరువులో 12, చింతలపాలెం 8, నేరేడుచర్ల 8, పాలకీడులో 2, గరిడేపల్లి 5, మఠంపల్లి 11 మొత్తంగా 58ప్రైవేట్ పాఠశాలలు ప్రస్తుతం పని చేస్తున్నాయి.**

ఈ పాఠశాలలు టెక్నో, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఐఐటి, జెఈఈ, గ్రామర్ వంటి సరికొత్త పేర్లతో ఆయా మండలాల్లో ఏర్పాటు చేసి ఎల్‌కెజి విద్యార్థులకే రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇవి కాకుండా పుస్తకాలు, టైలు, బెల్ట్‌లు, బస్ సౌకర్యం, హాస్టల్ వసతి, పరీక్షల ఫీజులు మరికొన్ని ఇతర ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివించుకోవాలనే తల్లిదండ్రుల ఆలోచనలు ప్రైవేట్ పాఠశాలలకు అక్రమ ఆదాయానికి మార్గాలుగా మారాయి. ముఖ్యంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో కార్పొరేట్ పాఠశాలలు వెలిసిన తర్వాత పాఠశాలల ఫీజుల దోపిడి బాగా పెరిగింది. ముఖ్యంగా విద్యాహక్కు చట్టం ప్రకారం తీసుకోవలసిన ఫీజులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, కనీస వసతులు ఈ పాఠశాలల్లో లేకుండా పోతున్నాయి. వాస్తవంగా ప్రాథమిక విద్య నేర్చుకునే విద్యార్థులు ఒక తరగతికి 35 మంది హైసూ ్కల్ స్థాయిలో 40 మంది ఉండాల్సి ఉండగా అలా లేకుండా ఇరుకు గదుల్లో 80 నుంచి 100 మందిని ప్రభుత్వ నిబంధనలకు వి రుద్ధంగా కూర్చోబెట్టి చదువులు చెపుతున్నా జిల్లా, మండల స్థాయి విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి.

### కనీస వసతులు లేని పాఠశాలలు...

నియోజకవర్గంలో ఉన్న 58 ప్రైవేట్ పాఠశాలలు కనీస వసతులు మచ్చుకైనా కనిపించడం లేదు. ముఖ ్యంగా పాఠశాల అనుమతి ఒక పేరు ఉంటే మరొక పేరుతోపాఠశాలలు నడుస్తున్నాయి. అలాగే పాఠశాల ఏర్పాటులో భాగంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉండాల్సిన తరగతి గదులు, టాయ్‌లెట్లు, క్రీడా ప్రాంగణం,భోజన వసతి గృహం వంటివి ఇక్కడ ఉండవు. అనుమతులు తీసుకునేటపుడు చూపించే దస్రాలకు వాస్తవంగా ఉండే వసతులకు సంబంధమే ఉండదు. అనేక పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం నీరుకారుతున్నా అమలు చేయాల్సిన విద్యాధికారులు ముడుపులు తీసుకుంటూ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రైవేట్ పాఠశాలలు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆయా సెంటర్లలో పైరవీలతో మాస్ కాపీయింగ్ చేయించి 100కు 100 శాతం ఫలితాలు సాధించామని గొప్పలు చెప్పుకుంటూ కరపత్రాలను పంచి అడ్మిషన్లకై అడ్డదారులు తొక్కుతున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల వివరాల నోటీస్ బోర్డులు ఎక్కడ కనిపించని పరిస్థితులు ఉన్నాయి.

### వేలల్లో ఫీజులు, పుస్తకాలు, ఇతర మెటీరియల్స్ అమ్ముతూ దోపిడి ....

ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కెజి విద్యార్థులకే రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఫీజులున్నాయంటే ఈ పాఠశాలల ఫీజుల దోపిడిని అర్థం చేసుకోవచ్చు. ఒక వైపు వేలల్లో ఫీజులు తీసుకుంటూ మరోవైపు మెటీరియల్ పేరిట పుస్తకాలు, టైలు, బెల్ట్‌లు, నోట్సు లు, డ్రస్‌లు వంటివి అధిక ధరలకు అమ ్మకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎల్‌కెజి, చిన్న పిల్లల మెటీరియల్‌కు రూ.10 వేల నుండి రూ.15 వేల వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిసు ్తన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎక్కడ పాఠశాలలను తనిఖీ చేసినట్లు దాఖలా లేదు.

### అర్హత లేని టీచర్ల బోధన....

నియోజకవర్గంలో వెలిసిన 58 ఇంగ్లీష మీడియం పాఠశాలల పేర్లయితే గొప్పగా ఉంటునా ్నయి కానీ ఇందులో బోధించే టీచర్‌లలో ఎక్కువ మందికి డీఎడ్, బిఈడిఅర్హత పొందిన వారు తక్కువగా ఉన్నారు. ముఖ్యంగా ఈ కోర్సు లు పూర్తి చేసినా టెట్‌లో అర్హత సాదిస్తేనే విద్యాబోధన చేయాలనే నిబంధన పత్రాలపై ఉన్నా ఆ చరణలో మాత్రం అమల్లో లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీఎడ్ పూర్తి చేసి టెట్ అర్హత పొందిన వారు 1 నుండి 5వ తరగతి వరకు బోధిస్తారు. బిఎడ్ పూర్తి చేసి టెట్ క్వాలిఫై వారు హైస్కూల్ స్థాయి అనగా 6 నుండి 10వ తరగతి వరకు బోధిస్తారు. కానీ చాలా పాఠశాలల్లో ఇంటర్, డిగ్రీ చదివిన వారితో తూ.తు. మ ంత్రంగా చదువులు చెప్పిస్తూ ఫీజులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. అంతేగాకుండా వేసవిలో సెలవులు ఇవ్వకుండా విద్యార్థులను పాఠశాలల్లో చేర్పిస్తేనే ఉద్యోగాలు ఉంటాయని టీచర్లకు హుకుంలు జారీ చేస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తున్నారు.

### పర్యవేక్షణ పట్టని విద్యాధికారులు ...

ప్రైవేట ్ పాఠశాలల ఫీజుల దోపిడీ ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేస్తూ కనీస వసతులు లేకపోయినా చర్యలు తీసుకోవలసిన జిల్లా, మండలస్థాయి అధికారులు నిమ్మ కు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఉంది. ఈ పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలు కాకపోయినా నిబంధనలు గాలికొదిలేస్తున్నా పట్టించుకునే పరిస్థితే లే కుండా పోయింది. ఒకపక్క ప్రభుత్వం ఉన్నతస్థాయి విద్యాధికారులు ప్రభుత్వ పుస్తకాలు మాత్రమే విద్యాబోధనకు ఉపయోగించాలని చెపుతున్నా ఈ పాఠశాలలో అవేమీ పట్టకుండా తాము ముద్రించిన లేదా ముద్రించుకున్న మెటీరియల్స్‌తోపాటు టైలు, బెల ్ట్‌లు, నోట్సు లు దుకాణాల మాదిరిగా తెరిచి అక్రమంగా అమ్ముకుంటు న్న చర్యలు మాత్రం శూన్యం. దీంతో నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల తీరు ఆడిందే ఆటగా పాడిందే పాటగా మారింది. విద్యాధికారులు ఇప్పటికైనా ఈ విషయంపై దృష్టి పెట్టి ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు, విద్యావేత్తలు కోరుతున్నారు.

## పెరుగుతున్న కూరగాయలధరలతో

# జనం బెంబేలు..

- యేటా సీజన్ ప్రారంభంలో ఇదే పరిస్థితి
- ముందుకు చూపులేని అధికారులు



**కట్టంగూర్ /నకిరేకల్,జూన్ 23,ప్రభాతవార్త : వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో కూరగాయల ధరలు సగటు మనిషిని అతలాకుతలం చేస్తున్నాయి. అసలే ఈ ప్రాంతంలో నీటి వనరులు అంతంత మాత్రంగానే అందుబాటులో ఉన్నాయి. యాసంగిలో సాగు చేసినన పంటలను తొలగించి వానాకాలం పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధంకావడంతో కూరగాయల సాగు గణనీయంగా పడిపోయింది. దీంతో ధరలు మరింత పైపైకి వస్తున్నాయి. భూగర్భ జలాలు అడుగంటుకపోవడంతో అక్కడక్కడ బోరుబావుల కింద కూరగాయలను సాగుచేసే పరిస్థితులు కూడా లేవంటున్నారు.వానాకాలం సీజన్ ప్రారంభమై 20రోజులు గడిచిపోతున్న ఆశించినస్థాయిలో వర్షపాతం నమోదు కావడంలేదు.గత పక్షం రోజులుగా పైపైకి వస్తున్న కూరగాయల ధరలతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.**

పెరిగిన ధరలతో కూరగాయల జోలికి వెళ్లకుండా పప్పుదినుసులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందంటున్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పంటల సాగుకు రైతులను సమయాత్తం చేయాల్సిన హార్టికల్చర్ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు కనిపించడంలేదు. వానాకాలం సీజన్లో లో కూరగాయల సాగుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయినా ఇప్పటివరకు ఖరీఫ్ ప్రణాళికను సిద్ధం చేసినట్లు కనిపించడం లేదు.అయితే రైతులే సొంత అనుభవంతో స్వయంగా కూరగాయాల సాగునుచేస్తున్నా.. సంబంధిత శాఖ అధికారుల సలహాలు, సూచనలు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదంటున్నారు.

### వందదాటిని మిర్చీ రేటు....

ప్రతియేటా జూన్, జూలై మాసాలలో కూరగాయల ధరలు భారీగా పెరుగుతున్నా.. అధికారులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదు. దీంతో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. అలాగే సాగు విస్తీర్ణం ఘననీయంగా తగ్గిపోయి దిగుబడులు తగ్గి పోతున్నాయి. ఇప్పటికే పచ్చిమిర్చి సెంచరీ దాటిపోవడంతో టమాట రూ.80 నుంచి 100, వంకాయ రూ.80, బీరకాయ రూ.120, బెండకాయ రూ.80, దొండకాయ రూ.80, చిక్కుడు రూ.100, గోరుచిక్కుడు రూ.80, పాలకూర రూ.115, కాకరకాయ రూ.70, సోరకాయ రూ.40, ఆకుగోబి రూ.50, పువ్వుగోబి రూ.90కి చేరుకుంది. నిన్నమొన్నటి వరకు కిలో చొప్పున కొనుగోలు చేసిన వినియోగదారులు.. ప్రస్తుతం పావుకిలో తోనే సరిపెట్టుకుంటున్నారు. కొందరైతే వేసవి ఎండలు ముగిసే వరకు కూరగాయల జోలికి వెల్లకపోవడమే మంచిదంటున్నారు. అధికారులకు ముందుచూపు లేకపోవడంతోనే ఇలా కూరగాయల ధరలు పెరిగిపోతున్నాయని జనం మండిపడుతున్నారు. ధరల నియంత్రణకు కనీస చర్యలు చేపట్టకపోవడం సరైంది కాదంటున్నారు.

### ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి....

వానాకాలంలో డిమాండ్‌కు అనుగుణంగా కూరగాయల సాగును చేపట్టే విధంగా అన్నదాతల్లో అవగాహన కల్పించాలి. కానీ ఎక్కడా అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. ఉద్యానవన శాఖాధికారులు కార్యాలయానికి పరిమితం కావడంతో కూరగాయల సాగు గణనీయంగా పడిపోతుంది. రైతులకున్న సాగు అనుభవంతోనే అక్కడక్కడ సాగు చేస్తున్నప్పటికీ జిల్లాలో డిమాండ్‌నకు సరిపడా.. కురగాయల సాగు కావడంలేదని తెలుస్తోంది. దీంతో పొరుగు రాష్ట్రమైన మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి కూరగాయలను భారీగా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. నిత్యం వ్యాపారులు హోల్ సెల్గా కూరగాయలను దిగుమతి చేస్తూ అధిక ధరలకు అమ్మేస్తున్నారు. జిల్లాలో దిగుబడులు లేకపోవడంతో గత్యంతరం లేక అధికధరలకు కొనుగోలు చేస్తూ అమ్మేస్తున్నారు. అలాగే రైతులకు విత్తనాల ఎంపికలో అవగాహన లేకపోవడంతో దిగు బడులు తగ్గి నష్టాల పాలవుతున్నారు. పొరుగు రాష్ట్రాలపై ఆధారపడడంతోనే రవాణా చార్జీల ఖర్చు భారం పెరిగిపోయి.. ధరలు అమాంతంగా పెరుగుతున్నాయని విని యోగారులు చెబుతున్నారు.అ ంతేకాకుండా స్థానికంగానే కూరగాయల సాగును చేపట్టి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండదంటున్నారు.



**ఏం కొనే పరిస్థితి లేదు..: ఊట్కూరి రాజశేఖర్, అంబేద్కర్‌నగర్,**



గత పక్షం రోజుల వరకు రూ.40 నుంచి 60 పలికిన టమాట ధర.. ప్రస్తుతం రూ.80కి పెరగడంతో కొనే పరిస్థితులు కనిపించడం లేదని మండలకేంద్రానికి చెందిన ఊట్కూరి రాజశేఖర్ అభిప్రాయపడ్డారు. ప్రతీ వంటలో టమాట తప్పనిసరిగా ఉంటుంది. మొన్నటి వరకు కిలో, రెండు కిలోల వరకు కొనేవాళ్లం. ప్రస్తుతం అర కిలోతో సరిపెట్టు కుంటున్నాం. తక్కువ ధరలు ఉన్న కూరగాయలనే కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఇలా ఎందుకు ధరలు పెరుగుతున్నాయో అర్థం కావడం లేదని రాజశేఖర్ వాపోయారు.

**ఏం కొనే పరిస్థితి లేదు.. : దోరెపల్లి ఏడుకొండలుగౌడ్,కట్టంగూర్ వాసి**



ప్రస్తుతం గ్రామాల్లో పంటలసాగు పనులు వ ఋ వ ్మ ం ం గా సాగుతున్నాయి. దీంతో ఎక్కడ కూడా కూరగాయల సాగు కన్పించడంలేదు. దిగుబడులులేక ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని మండలకేంద్రానికి చెందిన దోరేపల్లి ఏడుకొండలుగౌడ్ పేర్కొన్నారు. ధరలు పెరగడంతో కంది,పెసర పప్పులతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, కూరగాయలు కొనుకంటే పావుకిలో చికెన్ కొంటే మేలు అనే పరిస్థితి వచ్చిందన్నారు.చికెన్ ధరల కంటే కూరగాయల ధరలే అధికంగా ఉన్నాయన్నారు. ఏది కొన్నా పావుకిలోతేనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి అన్నారు.

# రోగులకు మెరుగైన వసతులు కల్పించాలి

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ ప్రాంతీయ అసుపత్రికి వివిధ సమస్యలతో వచ్చే రోగులకు, సహాయకులకు మెరుగైన వసతులు కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. అదివారం అసుపత్రిలోని పరిసరాలను డాక్టర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వివిధ వార్డుల్లో నెలకొన్న పారిశుద్ధ్య, పరిశుభ్రత సమస్యలను వెంటనే పరిష్కరించి అసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు.



రోగుల వెంట వచ్చేసహాయకుల విశ్రాంతి కొరకు పచ్చని చెట్లను సంరక్షించడంతో పాటు బల్లాలను ఏర్పాటు చేయాలన్నారు. అసుపత్రికి వచ్చే రోగులు నమ్మకంతో రావాలని, అలా వచ్చిన వారిని సొంత ఇంటిని మైమరించేలా సౌకర్యాలను మెరుగుపర్చాలన్నారు. ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసిందని, అసుపత్రి స్థాయిని బట్టి అధునాతనమైన మౌలిక వసతులతో పాటు వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం రోగులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరథ్, డిప్యూటి డిఎంహెచ్ఓ కేసా రవి, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# కోదాటి దశరథ సేవలు మరువలేనివి

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త

కోదాటి దశరథ గ్రామానిక చేసిన సేవలు మరువలేనివని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అదివారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో దశరథ 3వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్నిఅదివారం అయన అవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో రిటైర్మెంట్ తర్వాత అల్ పెన్షనర్స్ యూనియన్‌ఖమ్మం జిల్లా నాయకుడిగా సేవలు అందించారన్నారు. నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం సొంత ఊరు గోగువారిగూడెంలో ప్రజలకు సేవల ఒదించార నికొనియాడారు. వర్ధంతి సందర్భంగా దశరథ కుటుంబ సభ్యులు తమ సొంత స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా 84 గజాల స్థలాన్నిగ్రామానికి దానం చేయడం అభినందనీయమన్నారు. అల్ పెన్షనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మవ్వా రంగయ్య మాట్లాడుతూ దశరథ పెన్షనర్స్ సమస్యలపైఅలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమానికి దశరథ పెద్ద కుమారుడు కోదాటి గిరి అధ్యక్షత వహించగా అల్ పెన్షనర్స్ యూనియన్ కళ్యాణం నాగేశ్వర్‌రావు, వాసిరెడ్డి వీరభద్రం, గోపిచంద్, వాసిరెడ్డి మల్లిఖార్జున్‌రావు, జనార్ధనస్వామి, టిడిపి రాష్ట్ర నాయకులు



పాదుపల్లి సురేష్, ఐనంపూడి సాంబయ్య, సంక్రాంతి వెంకటేశ్వర్‌రావు, బండ మట్టయ్య, మైలపల్లి వెంకటేశ్వర్‌రావు, ద్రోణాచారి, సంక్రాంతి లక్ష్మణ్‌రావు, కోదాటి కనకదుర్గ, శ్రీనివాస్‌రావు, కొల్లు పద్మ, మాధవరావు, అఖిలపక్ష పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 48గంటల్లో బధిర మైనర్ బాలిక కిడ్నాప్ కేసు చేదించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో ఇటీవల కిడ్నాప్‌కు గురైన బధిర(మూగ, చెవుడు)మైనర్‌బాలిక కిడ్నాప్ కేసులో చాకచక్యంగా వ్యవహరించి 48గంటల్లో కేసునుచేదించి, నిందితున్ని అరెస్ట్ చేసి బాలికను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన ఒన్‌టౌన్ పోలీసులు అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రాంనగర్‌కు చెందిన 16 ఏళ్ల బధిర బాలికను సమీపంలోని ఓప్లాంట్‌లో పనిచేస్తున్న వలస కూలీ అయినయువకుడు మాయమాటలతో మభ్యపెట్టి ఈనెల 19న రాత్రి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు ఒన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సిఐ సుధాకర్ అధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సిసిటివి ఫుటేజ్ దృశ్యాలు, మొబైల్ సిగ్నల్స్ అధారంగా బాలిక అంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. ప్రత్యేక పోలీస్ బృందం వెంటనే అక్కడికి చేరుకొనినిందితునిడిని, బాలికను అదుపులోకి తీసుకున్నారు. బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకుఅప్పగించి, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కుతరలించారు. తమ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తమ బధిర కుమార్తెను క్షేమంగా ఇంటికి చేర్చినఒన్‌టౌన్ పోలీసులకుతల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కేసును చాకచక్యంగా చేధించిన ఒన్‌టౌన్ సిఐ సుధాకర్, ఎస్‌ఐలు శ్రీనునాయక్, రవినాయక్, కానిస్టేబుల్‌ఎస్.వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఉన్నతాధికారులు ప్రశంసించారు. పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రిజర్వేషన్ ప్రకారం పధోన్నతులు కల్పించడం లేదు

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ పధోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అడక్వాసిప్రకారం పధోన్నతులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌మాలోతు దశరథనాయక్, బిసి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్‌లు అరోపించారు. ఉమ్మడి నల్లగొండజిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులకు పధోన్నతులు ఇచ్చేటప్పుడు అడక్వాసి ప్రకారం పధోన్నతులుఇవ్వాల్సి ఉండగా కొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం భర్తీ అయిందని జీరో చూపుతుండగా మరికొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం పధోన్నతులుఇవ్వడం లేదన్నారు. ఎస్సిలకు 15శాతం, ఎస్టీలకు పదిశాతం ప్రకారం పధోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయడం లేదన్నారు. విద్యాశాఖఅధికారులు విడుదల చేసిన అడక్వాసి జాబితాలో స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఈ విషయమై విద్యాశాఖాధికారులు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అధికారులు పధోన్నతులు విషయమై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం నాయకులు మక్లానాయక్, సీతారాం, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## యాద్గార్‌పల్లి చెరువు హద్దులపై అధికారుల సర్వే

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి పందిర్లచెరువు సర్వే పనులను అదివారం రెవిన్యూ, ఐబి అధికారులు సంయుక్తంగా కలిసి నిర్వహించారు. మిర్యాలగూడ సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు చెరువు అక్రమణలపై అమరణ దీక్ష చేయనున్నట్లు ప్రకటించడంతో అధికారులు సర్వేపనులు చేశారు. చెరువు విస్తీర్ణంకు సంబంధించి మ్యాప్‌తో మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, డివిజన్ సర్వేయర్ బాలాజీ అధ్వర్యంలో హద్దుల పనులను చేపట్టారు. ఈ సందర్భంగా రుషికేశ్వర్‌రాజు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని చెరువులన్నింటికి సంపూర్ణంగా హద్దులు నిర్ణయించేంత వరకు మా అమరణనిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, ఐబి ఎఈ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమృతం సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త



అట్టడుగు వర్గాల అశాజ్యోతిగా, ప్రజాసమస్యలపై అవిశ్రాంత పోరాటం చేసిన మహనీయుడు కోడిరెక్క అమృతం అని, అయన సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. అమృతం 21వ వర్ధంతి సందర్భంగా స్థానిక వినోభానగర్‌లోఅయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అయన మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్‌గా మురికివాడల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారన్నారు. అయన బాటలోనే సోదరుడు, స్థానిక మాజీ కౌన్సిలర్ స్వర్గీయ కోడిరెక్క విజయ్‌కుమార్ పయనించిప్రజాభిమానాన్ని చేరుకొని స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా గెలుపొంది ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోరెడిక్క శౌరి, కోడిరెక్క కిరణ్‌కుమార్‌లు ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వారి తల్లిదండ్రుల ఫోటోలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క రాజేందర్, రాజరత్నం, కోడిరెక్క నూతన్, సన్ని, ఎడిఎ కోడిరెక్క రవికుమార్, మర్రి జోజి, తాళ్లపల్లి నాగయ్య, తాళ్లపల్లి నర్సింహ్మ, వార్డు ఇంచార్జి ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణమాఫీ ఘనత కాంగ్రెస్ దే

## మంత్రివర్గ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రుణమాఫీ సందర్భంగా సూర్యాపేటలో ఆదివారం మంత్రివర్గ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలుపుకున్నారని, ఇదొక చారిత్రాత్మక నిర్ణయం అని దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయం పండుగల చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఏరువాక పౌర్ణమి రోజు రైతులకు రుణమాఫీ ప్రకటించి భారాన్ని దించిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. గ్రామాల్లో ప్రతి రైతుతో కలిసి సంబరాలు చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రుణమాఫీ హామీ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డికి, మంత్రావర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ సభ్యులు రామ్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

### గంధమల్ల గ్రామ కాలనీ మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా బొత్త రాములు ఏకగ్రీవ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ కాలనీ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా బొత్త రాములు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా బొత్త సత్యనారాయణ, నక్కల వెంకటేశంను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాల సంఘం చైర్మన్ మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, పాల సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆయనను పాల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సాప కృష్ణయ్య, ఆవుల వెంకటేశం, సాప రాజేష్, ఆలేటి కృష్ణయ్య, రమణబోయిన నాగేష్, కూతురు సత్తయ్య, గడిపే ఎల్లయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన బుగ్గ భార్గవి

### -ప్రత్యేక గుర్తింపు పొందిన పారుపల్లి ఉన్నత పాఠశాల

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని బుగ్గ భార్గవి జాతీయ ఇన్ స్పైర్ అవార్డుకు ఎంపికయింది. ఆదివారం ఈ సంద ర్భంగా ఎంఈఓ జంగిటి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎం.శశి కువ ార్, అప్పటి ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు బుస్సా రమేష్ గుప్తా, వారి పల్లి గ్రామస్తులు, అన్ని పార్టీల బాధ్యులు భార్గవిని ప్రత్యేకంగా అభిన ందించారు. రాష్ట్రస్థాయిలో పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన పాల సంఘం చైర్మన్‌గా మాడిశెట్టి మహేందర్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పాల సంఘం చైర్మన్‌గా మాడిశెట్టి మహేందర్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్లుగా రమణబోయిన చందును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మాడిశెట్టి మహేందర్ మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘం సభ్యులకు సహాయ సహకారాలను అందజేసి రాబోవు కాలంలో సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. నా చైర్మన్ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. అనంతరం నూతన చైర్మన్‌ను పాల సంఘం డైరెక్టర్లు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేముల అశోక్, గుమ్మడి బాలయ్య, సాగర్ల ఎల్లేష్, బొత్త శ్రీకాంత్, జల్లోల కర్ణాకర్, మాడిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల గణేషన కూతురు వినీషా ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ప్రభుత్వం నుండి మంజూరైన రూ.2,50,000 ఎల్‌ఓసి చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన నివాసంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తీగల కిష్టయ్య, బెలిదెనాగేశ్వర్, గొళ్ల యాదయ్య, జిట్ట సత్తయ్య, బర్ల నర్సింహా, బర్ల జగదీశ్వర్, జిట్ట స్వామి, ఏగ్గె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, దాచేపల్లి శ్రీను, గిరిజన మోర్చా నాయకులు శ్రీను నాయక్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు గణేష్ నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మార్క శివ, సాధన పోయిన శంకర్, సంఘం వేణు, పాండు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

వలిగొండ ప్రభాతవార్త:

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే ప్రభుత్వంపై యుద్ధమే నిర్వహిస్తామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోధీ రాందేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో కులగనల నిర్వహించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ అనిల్, గొలుసుల మధు, వెంకట్ గౌడ్, సురేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీ

### -ఏడుగురికి తీవ్రగాయాలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన ఆదివారం ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆలేరు పట్టణానికి చెందిన వెంకటేష్, లీలావతి, నాగలక్ష్మి, హాన్సిక, ధనుష్, వంశీ తేజ్‌లు కారులో హైదరాబాద్‌కు వెళుతుండగా రాయగిరి బ్రిడ్జిపై కోన మారుతి ప్రవహిస్తున్న కారు భువనగిరి వైపు నుండి వస్తు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి ఎదురుగా వస్తున్న కారుని ఢీ కొట్టడంతో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## అల్లనేరడి చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని ఎదుల్లగూడెం గ్రామా నికి చెందిన కొలను మోహ న్‌రెడ్డి(42) అల్లనేరడి చెట్టు ఎక్కి పండ్లు కోస్తుండగా ప్రమాదవశాత్తు కొమ్మ విరిగి క్రిందపడగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకు ంది. మృతుని భార్య కొలను శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

## ఆలేరు కురుమ సంఘం

ఆలేరు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విఫ్, ఆలేరు ఎమ్మెల్యే, బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకకు మంత్రి పదవి ఇవ్వాలని ఆలేరు కురుమ సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రం శారజీపేట గ్రామంలో అధ్యక్షులు బండ పర్వతాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలకు సమావేశంలో హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్నటువంటి గొల్ల కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరైనా కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాబోయే మంత్రివర్త విస్తరణలో బీర్ల ఐలన్నకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు



నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జుకంటి రమేష్, కుళ్ళ నర్సింహులు, పిక్క శ్రీనివాస్, మంగ నర్సింహులు, పెరపు శ్రీశైలం, బండి నాగరాజు, వీరమళ్ళు, కర్రే అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గుండాల ప్రభాతవార్త:

గుండాల మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ సంతోషకరమైన నిర్ణయంతో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు జేజేలు పలుకుతున్నారని అన్నారు. గుండాల మండల రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పాఈర్ట అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి,



గ్రామ శాఖ అధ్యక్షులు అన్నేపర్తి యాదగిరి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో లక్ష లక్ష్మీ గణపతి హోమం

## -బ్రహ్మశ్రీ తీగుళ్ల శ్రీనివాస శర్మచే నిర్వహణ

రాజాపేట ప్రభాతవార్త:

లక్ష్మీ గణపతి ఉపాసకులు బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాస శర్మచే రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మూడు రోజు ఆదివారం పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. బ్రహ్మాది దేవతలు ఎల్లరు సకల కార్యక్రమముల ప్రారంభమునకు ముందు ఏ దేవుని పూజించి కృతార్థులు కాగలిగినారో అట్టి గజవదనుని అనుగ్రహము వలన మనమందరము చేయు సకల కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగి ఐశ్వర్య సిద్ధి కలగాలని, సకల జనులు సుఖశాంతులతో వర్ధిల్లాలి అనే సత్సంకల్పంతో లోకకళ్యాణార్థం సకల దేవతా నిలయం అయిన రామకృష్ణ సాయి మందిరంలో పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము జ్యేష్ఠ మాసంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ తెలిపారు. జ్యేష్ఠ శుద్ధ చతుర్ధశి 21వ తేదీ నుండి 25వ తేదీ జేష్ట బహుళ చవితి(సంకష్టహర చతుర్ధి) మంగళవారం వరకు ఐదు రోజులపాటు జరగనున్నట్లు వివరించారు. మూడవ రోజు ఆదివారం రోజున ఉదయం వేకువ జామున 4 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనములు, స్థాపిత దేవత పూజలు జరిగాయి. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకం,



ప్రదోషకాల పూజ గరిక పూజ ఏకవింశతి మోదక సమర్పణ మంగళహారతి మంత్రపుష్పం తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమంలో బెజుగం చంద్రశేఖర్ స్వప్న, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి, కటకం లక్ష్మణ్ ప్రణవి, పెద్ది సంతోష్ సంతోషిని, విష్ణు చారి యమున, బుడమ సత్యనారాయణ పద్మ, పొన్న సంతోష్ బాలమని, బీరు శ్రీను లక్ష్మి, మాశెట్టి శ్రీను శోభ రాణి, చిన్నం సంతోష్ రోజా, బల్ల బద్రి నారాయణ, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు, బీరు శ్రీనివాసులు భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ శ్వాత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.

## పాల సంఘం చైర్మన్‌ను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం చైర్మన్‌గా రెండవసారి ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా సుశిత గ్రామీణ ఐవద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేల్పుపల్లి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి గ్రామ పాడి రైతులకు సేవలు అందించడంతోపాటు రాబోవు కాలంలో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా మదర్ డైరీ చైర్మన్‌గా ఉన్నత పదవిని అధిరోహించి రెండు ఉమ్మడి జిల్లాల పాడి రైతులను అభివృద్ధి పథంలో నడిపి మంచి గుర్తింపు పొందాలని కోరారు. పాడి రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు.



# ఆలేరు ఎక్సైజ్ దాడులు

ఆలేరు ప్ర భాతవార్త:



ఆలేరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలోని నాటుసారాయి తయారీ అనుమానిత ప్రాంతాలలో గత రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని ఆలేరు ఎక్సైజ్ సీఐ టీ.దీపిక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు మండలం కందిగడ్డతండ, సేవాలాల్కొండ, రాజాపేట మండలం పుట్టగూడెం, తుర్కపల్లి మండలం శ్రీనివాసపురంలో తనిఖీలు చేపట్టామన్నారు. కందిగడ్డతండ సమీపంలో ఐలయ్య అనే వ్యక్తి నాటు సారాయిని తయారు చేస్తూ పట్టుబడడంతో బ్రీచ్ కేసు నమోదు చేశామన్నారు. తహసిల్దారు ఎదుట హాజరుపర్చగా రూ.లక్ష జరిమానాగా విధించారని తెలిపారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి


భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ.. భారతదేశ యువతలో స్ఫూర్తి నింపినటువంటి మహనీయుడు ముఖర్జీ అని, అటువంటి దేశభక్తి కలిగిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు పాదరాజు ఉమాశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రాళ్ల బండి కృష్ణ చారి, రత్నపురం శ్రీవైలం, పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు యంజాల మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పలమ్మ పండుగ వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని రాం నగర్ చౌరస్తా, రామాలయం పక్కన ఉన్న ఉప్పలమ్మ ఆలయంలో ఆదివారం ఘనంగా వార్షికోత్సవ పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఉదయగిరి విజయకుమార్, బోర్ర రాకేష్, పంగరెక్క స్వామి, ఆలయ నిర్వహకులు పోతంశెట్టి రమేష్, కటకం గోవర్ధన్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

# రక్షణ వలయం లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

## విద్యుత్ షాక్‌కు గురై రూ.70 వేల విలువ గల ఆవు మృతి

నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ వలయం లేకపోవడంతో ఆదివారం సుమారు రూ.70 వేల విలువ గల ఆవు విద్యుత్ షాక్‌కుగురై అక్కడికక్కడే మృతి చెందింది. జన సంచారం గల ప్రదేశంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు స్థానిక పాల వ్యాపారి బాబూరావుకు చెందిన ఆవు మేతకు వెళుతూ ప్రమాదవశాత్తు ఎలాంటి రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఇడ్లీ బండ్లు, తోపుడుబండ్లు, చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దీంతో మనుషులకు కూడా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. రహదా రి విస్తరణలో భాగంగా ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి్సి ఉండగా విద్యుత్ శాఖ తొలగించలేదు. అంతేగాక రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాం టి రక్షణ ఏర్పాటు చేయకపోవడం విద్యుత్ శాఖ



నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన జరిగింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ వలన ఏ క్షణమైనా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికైనా తరలించాలని, లేదా రక్షణ వలయం అయినా ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కల్వర్టుకు రక్షణ గోడ నిర్మించాలి

నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్‌పహాడ్ రోడ్డులో నర్సయ్యగూడెం సమీపంలో ఉన్న కల్వర్టుకు రక్షణ గోడ నిర్మించి ప్రమాదాలను నివారించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం ప్రమాదకర స్థితిలో ఉన్న వాల్ లేని కల్వర్టును పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ కల్వర్టుకు రక్షణ గోడ లేకపోవడమే గాకుండా ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయకపోవడం వలన నేరేడుచర్ల, పాలకవీడు మండలాల ప్రజలు, ప్రయాణీకులు ఈ రహదారి గుండానే ప్రతి నిత్యం వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయాణిస్తుంటారని దీంతో ప్రమాదాలు సంభవిస్తాయని వెంటనే వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని ఈ



కల్వర్టుకు రక్షణగోడ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమరాజు వెంకట్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ ఆవరణలో ఆదివారం జరిగిన సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లోని పుర వీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మురికి కాలువల్లో, వీధుల్లో, గుంతల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని, లీకేజీ పైపుల ద్వారా కలుషితమైన నీరు వచ్చే అవకాశం ఉన్నందున లీకేజీ పైపులను గుర్తించి వెంటనే రిపేర్ చేయాలని, మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా పరిశుభ్రపరచాలని, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని కోరారు. ఇంటి పరిసరాలు, పుర వీధుల పరిశుభ్రత పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, డెంగీ, మలేరియా, చికెన్ గున్య వంటి వ్యాధులు ప్రబలకుండ దోమలను నివారించాలని కోరారు. పరిశుభ్రతతో పాటు మంచినీటి సరఫరా, వీధిలైట్లు, పల్లె ప్రకృతి వనాలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య దేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగాసూర్యదేవునికి సూర్యనమస్కారములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, హారతులు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్)నుపట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షులు ఇంటి రవి మాట్లాడుతూ భారతదేశంలో జనసంఘ్ పార్టీ స్థాపించి భారతదేశం అఖండతను కాపాడటానికి శ్యాం ప్రసాద్ ముఖర్జీ కృషి చేశారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్‌లో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటు నాగరాజు, కొల్లోజు నాగేంద్రచారి, బత్తుల ఉపేందర్, విజయ్, కోటయ్యచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

## నాణ్యత గల విత్తనాలతో అధిక పంట దిగుబడులు

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని ఎర్రగట్టు తండాలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా నాణ్యత గల విత్తనాలను సమకూర్చున్నపుడే అధిక పంట దిగుబడులు వస్తాయని అన్నారు. వరి, పత్తి, మిర్చి విత్తనముల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని వ్యవసాయశాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ దుకాణాల్లోనే విత్తనములు కొనుగోలు చేయాలని, దుకాణంలో బిల్లు తీసుకోవాలని, అట్టి బిల్లును పంట చేతికొచ్చేంత వరకు ఇంటిలో దాచి ఉంచాలని, విత్తనములు మొలకెత్తే దశలో, పూత దశలో పంటలోపం కనిపిస్తే వ్యవసాయశాఖ అధికారులను, సిబ్బందిని గానీ సంప్రదించాలని, విత్తనములు తీసుకున్న వెంటనే మొలక శాతాన్ని చూసుకోవాలని, మొలక శాతం సంతృప్తికరంగా ఉన్నపుడే విత్తనాలుగా వాడాలని తెలిపారు. వ్యవసాయ భూముల్లో భూసార బలం పెరగడంతో కోసం పచ్చిరొట్ట ఎరువులను, ఎరువుల మట్టిని, పశువుల ఎరువులను, గొర్రెల, మేకల పెంట ఎరువులను భూములకు తప్పనిసరిగా ఉపయోగించాలని, దీనివల్ల ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులను సాధించేందుకు ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఎం, సిఐటియు, సిమెంట్ పరిశ్రమల కార్మిక సంఘాల సమావేశంలో జిల్లా బాధ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమల్లో కాంట్రాక్టర్ల పరిధిలో పని చేసే వేలాది మంది కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.32వేల చొప్పున ఇవ్వాలని, ఉచిత వైద్యం, ఉచిత విద్య సౌకర్యాలు కల్పించి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల ఆరోగ్యాలను పరిరక్షించేందుకు పరిశ్రమల్లో దుమ్ము, ధూళి కాలుష్యాన్ని నివారించాలని, నాణ్యత గల కాలుష్య యంత్రాలను నివారించాలని కోరారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సంఘాల నాయకులు వెంకటేష్, నర్సింహారావు, అశోక్, శంభయ్య, హుస్సేన్, వెంకటరెడ్డి, సైదులు, ఎల్లయ్య, లక్ష్మమ్మ, మరియమ్మ, హుస్సేన్, జానీతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ ఎల్లన్న వర్ధంతి

నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త

ప్రజాయుద్ధం పోరుకెరటం కామ్రేడ్ ఎల్లన్న 28వ వర్ధంతిని ఆదివారం నేరేడుచర్లలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన యోధుడు ఎల్లన్న అన్నారు. అలాంటి వ్యక్తి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పిడిఎస్‌యు అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షులు నాగమణి, శ్యామల, పావని, దేవయ్య, మాలాంబి, జానీబేగం , పాతిమా, కృష్ణమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

*తిరుమలగిరి సాగర్, జూన్ 23, (ప్రభాతవార్త):*
అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరె రమేష్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల పేర్లు ఆకర్షణీయంగా సినిమా టైటిల్ మాదిరిగా పెట్టుకొని పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వేలాది సంఖ్యలో కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లు పుట్టుకొచ్చాయని, పాఠశాలల యాజమాన్యాలు కేవలం సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సుమారు 11 వేల వరకు ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లు ఉన్నాయని, వీటిలో లక్షలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నర్సరీ నుంచి 5వ తరగతి వరకు తమ పాఠశాలలోనే పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థులకు చెప్పి పుస్తకాలపై వేలాది రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. ఒక్కో పాఠశాల యాజమాన్యం ఒక్కో రకంగా పుస్తకాలు అందిస్తున్నారని అన్నారు. వాస్తవానికి స్కూళ్లలోనే పుస్తకాలు, డ్రస్సులు అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోకుండా అక్కడే స్టాల్ ఏర్పాటు చేసి ఇష్టమొచ్చిన ధరను నిర్ణయించి అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. ఫీజులకు అదనంగా పాఠశాలలో సీబీఎస్ఈ, ఐఐటీ అంటూ అదనంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించి పేద, మధ్య తరగతి ప్రజలపై భారం మోపకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపి, నవీన్, దిలీప్, రాహుల్, విష్ణు, తదితరులు ఉన్నారు.




## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు

*మద్దులపల్లి ప్రభాతవార్త:*
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకొని ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పాలనపరమైన ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలనే సంకల్పంతో జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుత కలెక్టర్ మండల కేంద్రంలో నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని పరిష్కారానికి నోచుకొని సమస్యలను పరిష్కరించుకునేందుకు పరిపాలన సౌలభ్యం కొరకు మండల స్థాయి అధికారులచే సమస్యలు పరిష్కరించుకునే విధంగా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి మండల కేంద్రంలోని ప్రజావాణి నిర్వహించేందుకు వినూత్న ఆలోచన చేసిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*
తిరుమలగిరి మున్సిపాలిటీ సుందరయ్య కాలనీకి గత 20 సంవత్సరాలుగా ఏలాంటి రోడ్డు సౌకర్యం లేని కాలనీకి ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేలు రోడ్డు సౌకర్యంతో పాటు డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రత్యేకంగా మున్సిపాలిటీ నిధుల నుండి కోటి రూపాయల కేటాయించి నందుకు కాలనీవాసులు ఆయన చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్ మాట్లాడుతూ.. ఎంతోమంది ప్రజాప్రతినిధులు, అధికారులకు, కాలనీవాసులు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నవించుకున్న రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయలేదని చెప్పారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీకి వెళ్లాలంటే కాలనీవాసులు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఎమ్మెల్యే మందుల సామేలు నిరుపేద ప్రజలు నివాసం ఉంటున్న కాలనీకి రోడ్డు సేవాకార్యం లేదని గుర్తించి మున్సిపాలిటీ నిధుల నుండి కోటి రూపాయలు రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు మంజూరు చేయించడం హర్షణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, లక్ష్మి, పానుగంటి గణేష్, రాజు, శోభ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏకకాలంలో రుణమాఫీ ఘనత కాంగ్రెస్ దే

### మంత్రివర్గ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

*ప్రభాతవార్త, సూర్యాపేట:*
ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రుణమాఫీ సందర్భంగా సూర్యాపేటలో ఆదివారం మంత్రివర్గ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలుపుకున్నారని, ఇదొక చారిత్రాత్మక నిర్ణయం అని దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయం పండుగల చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఏరువాక పౌర్ణమి రోజు రైతులకు రుణమాఫీ ప్రకటించి భారాన్ని దించిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. గ్రామాల్లో ప్రతి రైతుతో కలిసి సంబరాలు చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రుణమాఫీ హామీ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మంత్రావర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గంధమల్ల గ్రామ కాలనీ మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా బొత్త రాములు ఏకగ్రీవ ఎన్నిక

*తుర్కపల్లి ప్రభాతవార్త:*
తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ కాలనీ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా బొత్త రాములు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా బొత్త సత్యనారాయణ, నక్కల వెంకటేశంను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాల సంఘం చైర్మన్ మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, పాల సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆయనను పాల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సావ కృష్ణయ్య, ఆవుల వెంకటేశం, సావ రాజేష్, ఆలేటి కృష్ణయ్య, రమణబోయిన నాగేష్, కూతురు సత్తయ్య, గడిపె ఎల్లయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## మాటిస్తే నెరవేరుస్తాం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*
మాటిస్తే కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని తుంగతుర్తి సోషల్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య తెలిపారు. ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఒక రైతు బిడ్డగా తాను సైతం రైతన్నల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



## స్నేహితుల కుటుంబాకలు అండగా పూర్వ విద్యార్థులు

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



స్నేహితురాలు కుటుంబానికి అండగా నిలిచిన వెలిశాల జెడ్పీహెచ్ఎస్ 2005-2006 ఎస్ఎస్సీ మిత్ర బృందం ఇటీవల కాలంలో స్నేహితురాలు భానుమతి భర్త ఎడ్డే మహేషన విద్యుత్ షాక్‌తో అకాల మరణం చెందడంతో వారికి ఒక పాప బాబు ఉన్నారు. విషయం తెలుసుకొని స్నేహితులు చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి భానుమతి కుటుంబానికి తోటి స్నేహితులు రూ.20వేలు వారి ఇంటికికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, ఈదుల నరేష్, రెడ్డబోన నరేష్, ఏపూరి నరేష్, బత్తిని అనిత, ఎల్లంల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి

*వేములపల్లి ప్రభాతవార్త:*
వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బొడ్డు జయమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక సీపీఎం పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆదివారం మృతదేహాన్ని సందర్శించి మృతురాలి భర్త బొడ్డు లింగయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొల్కపట్నం సిపీఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ ట్యాంకర్‌తో అక్రమ డీజిల్, పెట్రోల్ దందా...?

-మొబైల్ ట్యాంకర్లో డీజిల్, పెట్రోల్ అమ్మకాలకు అనుమతులు ఉన్నాయా...?
-సివిల్ సప్లై అధికారుల మౌనం వెనుక అంతరార్థం ఏమిటి..?
-మన్యంలో మితిమీరుతున్న అక్రమ డీజిల్ దందా ఆపేదెవ్వరు




**ములుగు క్రైమ్,ప్రభాతవార్త:**
ములుగు జిల్లాలో కొద్ది సంవత్సరాలుగా డీజిల్, పెట్రోల్ అక్రమ దందాకు తెర లేపారు. ఏటూరునాగారం, తాడువాయి ప్రధాన రహదారిపై ఉనన పెట్రోల్ బంకు, ఏటూరునాగారం పూసురు బ్రిడ్జి రహదారిపై ఉన్న పెట్రోల్ బంకు నుండి బహిరంగంగా యదేచ్ఛగా డీజిల్, పెట్రోల్ ఒక మొబైల్ ట్యాంకర్ వాహనంలో డోర్ డెలివరీ చేస్తూ ఏజెన్సీ చట్టాలు, సివిల్ సప్లై నియమ నిబంధనలు పాతర పెట్టి ప్రతి నెల లక్షల రూపాయలు అక్రమంగా అర్జిస్తున్నారు. ఈ అక్రమ దందా అంతా అదికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు, కొందరు పెట్రోల్ బంక్ యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహజవనరులకు పుట్టినిల్లు అయిన ములుగు జిల్లాలో ఎర్ర మట్టి, గ్రావెల్, ఇసుక వంటి ఖనిజాలు విస్తారంగా ఉన్నాయి. వీటి తరలింపుకు కొన్ని మాఫియా ముఠాలు ఒక గ్రూపుగా ఏర్పడ్డాయి. సులువుగా డబ్బు సంపాదించవచ్చు అనే ఆలోచనతో కొందరు వీరితో చేతులు కలిపారు. ఎర్రమట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలకు భారీ యంత్రాల సాయం పెద్ద ఎత్తున అవసరం. వీటికి డిజిల్ కూడా పెద్ద ఎత్తున అవసరం ఉంటుంది.

**-నిబంధనలకు విరుద్ధంగా డీజిల్, పెట్రోల్ అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తప్పవు**
**-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రామ్ పతి నాయక్**



ములుగు జిల్లాలో మొబైల్ ట్యాంకర్ల ద్వారా డీజిల్, పెట్రోల్ అమ్మకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజిల్, పెట్రోల్ మొబైల్ ట్యాంకర్ల ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అమ్మకాలు సాగిస్తే, ఆ వాహనాన్ని సీజ్ చేస్తాం. మొబైల్ ట్యాంకర్ల ద్వారా ప్రభుత్వ అనుమతులు లేకుండా డీజిల్, పెట్రోల్ అమ్మకాలు చట్టరీత్యా నేరం.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా ఆదివారం ఏటూరు నాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంను ఏటూరునాగారం సిఐ అను ముల శ్రీనివాస్, ఎస్ఐ ఎస్‌కే.తాజుద్దీన్‌లు సందర్శించారు. గోగుపల్లి ప్రజల తో మాట్లాడిన సీఐ, ఎస్ఐ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వారు ప్రధనంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం

గతంలో కాంగ్రెస్ పాలనలో లక్ష రుణ మాఫీ
ప్రస్తుత ప్రభుత్వం ఏక కాలంలో 2 లక్షలు మాఫీ
కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి.రాజేందర్ గౌడ్
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు
కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు రాజేందర్ గౌడ్,
వంగ రవియాదవ్, పల్లె జయపాల్ రెడ్డి, ఎండీ. చాంద్ పాషా



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :** ఏక కాలంలో రైతుల పంట రుణమాఫీ రూ. 2 లక్షలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి కేబినెట్ అమోద ముద్ర వేసి రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆదేశాలను జారీ చేసినందున ములుగు జిల్లా రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు కాంగ్రెస్ కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో రాజేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఏక కాలంలో రూ. 1 లక్ష పంట రుణమాఫీ చేసి కష్టకాలంలో ఉన్న రైతులను ఆదుకున్నాడని ఆయన తెలిపారు. అదే కోవలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నారు. ఆరు గ్యారంటీల స్కీములు, ఇప్పుడు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల వరకు పంట రుణ మాఫీ చేయడం రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు కట్టించి, కరకట్టలు నిర్మించి, వర్షపు నీటిని నిలువ చేసేందుకు కుంటలు తవ్వించడం, బోర్లు వేయించడం, పంట రుణాలు అందించడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి నిరుపేదలను అదుకున్నామని ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల సమస్యలు తీర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలు ముందున్నారని అన్నారు. అందులో భాగంగానే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల విషయంలో తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయించడం, తడిసి రంగు మారిన ధాన్యంను సైతం ప్రభుత్వ ఆదేశాలతో కొనుగోలు చేసి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా, రాష్ట్ర, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుల వాహన తనిఖీలు

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**



మండలంలోని చిన్నబోయినపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ ఎస్‌కే తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించి, అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. ఈ సందర్భంగా వారు ప్రయాణికులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ... మహాప్రాణదానం !

-మంగపేట జ్వల ట్రస్ట్ పేదల కోసం ఇంకా ఎన్నో చేయాలి
-బీరెల్లి, దామెరవాయి యువకుల ఔదార్యం గొప్పది
-తాడ్వాయి ఎస్సై సేవా భావం, ప్రోత్సహం అభినందనీయం

**మేడారం, ప్రభాతవార్త :**
మారుమూల గ్రామాలలో సేవా భావాన్ని పెంపొందించుటకు రక్తదాన శిభిరాన్ని నిర్వహించాలని మంగపేటకు చెందిన జ్వాలా ట్రస్ట్ నిర్వహించింది. ఈ క్రమంలో తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిని సలహా తీసుకున్నారు. తాడ్వాయి మండలం మారుమూల ప్రాంతం అయిన దామెరవాయి గ్రామాలలో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహిస్తే బాగుంటుంది అని ఎస్సై ట్రస్ట్ సభ్యులకు సూచించారు. పోలీసుల తోడ్పాటు ఉంటేనే రక్తదాన శిభిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మూడు రోజులుగా రక్తదాన శిభిరం కోసం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. తాడ్వాయి పోలీసుల ఆధ్వర్యంలో ఈ శిభిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సాహవంతులైన యువకులు, విద్యావంతులు ఆరోగ్యంగా ఉన్నటువంటి గ్రామపెద్దలు, మహిళలు విద్యార్థులు ఈ రక్తదాన శిభిరంలో పాలుపంచుకోవచ్చునని కోరారు. దామెరవాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈ శిభిరం నిర్వహించారు. గ్రామస్తులు అప్పాజి తిరుపతి, నూశెట్టి రమేష్, మరికొందరుపెద్దలు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. అదేవిధంగా బీరెల్లికు చెందిన సీనియర్ యువ నాయకుడు పోగు నగేష్, బీరెల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు ఈ శిభిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా దామెరవాయి గ్రామానికి చెందిన ఇట్టికారి కృష్ణ, బాగె కోటేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులంతా రక్తదాన శిభిరంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ .. రక్తదాన శిభిరం ఇంత పెద్ద ఎత్తున నడుస్తుందని తాము అనుకోలేదని అన్నారు. యువకులు ముందుండి భారీఎత్తున నడిపించడం, జ్వాలా ట్రస్ట్ సభ్యులకు మూడు గ్రామాల యువకులు, తాడ్వాయి గ్రామస్తులు ప్రోత్సహించి చేదోడు, వాదోడుగా నిలవడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేసిన యువకులకు ప్రశంసాపత్రాలను జ్వాలా ట్రస్ట్ సభ్యులు అందజేశారు. దామెరవాయి గ్రామపెద్ద అప్పాజీ తిరుపతి మాట్లాడుతూ .. ఇక ముందు రక్తదాన



శిభిరాలను మరిన్ని నిర్వహించి ఎన్నోసేవలందించాలని జ్వాలా ట్రస్ట్ సంఘ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు, దామెరవాయి, బీరెల్లి, తాడ్వాయి, గ్రామాలకు చెందిన యువకులు, గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**చిట్యాల, జూన్ 23, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిట్యాలలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ విజయవాడ జాతీయ-రహదారిపై 17 బ్లాక్ స్పాట్‌లను గుర్తించామని, రూ. 325కోట్లతో పనులు చేపట్టనున్నట్లు డిసెంబర్‌లోపు పనుల పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలంటే తనకు ప్రాణమని, ప్రజల కోసం ప్రాణమిస్తానని, తన జీవితం ప్రజలకే అంకితం అని అన్నారు. నల్లగొండ జిల్లాకు రూ. 500కోట్లతో ఆర్‌అండ్‌బి రహదారులు తెచ్చానని, రానున్న నాలుగున్నర సంవత్సరాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పేదలకు ఇండ్లతో పాటు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు. నల్లగొండ నకిరేకల్ నియోజకవర్గాలు తనకు రెండు కళ్ళలాంటివని అన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రూ. 2లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామన్నారు. వారం రోజుల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలం ఉన్నచోట ఇల్లు కట్టించి ఇస్తామని అన్నారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు రూ. 400కోట్లతో 80వేల ఎకరాలకు మూడు నెలల్లో నీళ్ళు ఇస్తామని తెలిపారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బిసితో సహా ఇతర ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి 2200 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. రూ. 30వేల కోట్లతో హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారితోపాటు, ఇతర ఆర్‌అండ్‌బి రోడ్లకు రూ. 16వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరామని, నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని రోడ్లను ఆర్‌అండ్‌బి రోడ్లుగా మారుస్తామని తెలిపారు. చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తామని, నకిరేకల్ టోల్గేట్ వద్ద ఎన్నారైల సహకారంతో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు మంత్రి పదవిని సైతం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి త్యాగం చేశారని అన్నారు. తన నియోజకవర్గంలో రహదారులకు రూ. 100కోట్లు ఇచ్చారని, బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును పూర్తి చేస్తే 80వేల ఎకరాలకు నీరు వస్తుందని అన్నారు. సిరిపురం, సుంకనపల్లి రోడ్లను ఆర్‌అండ్‌బి రోడ్లుగా మార్చి బాగు చేయాలని ఆయన కోరారు. ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్‌ను చేపట్టడం జరిగిందని గత ప్రభుత్వంలో చేయని పనులన్నింటిని ఇప్పుడు రాష్ట్ర ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి చేస్తున్నారని తెలిపారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, రెవిన్యూ అధనపు కలెక్టర్ జి.శ్రీనివాస్, నల్లగొండ ఆర్‌డివో రవి, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అదికారులు, స్థానిక అధికారులు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, ఏర్పుల పరమేష్, ఎద్దులపురి కృష్ణ, వనమా వెంకటేశ్వర్లు, బెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతుల వెల్లువ





నలగొండ అర్బన్ ప్రభాతవార్త: రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆదివారం వినతులు వెల్లువెత్తాయి. తన క్యాంపు కార్యాలయ సమీపంలో గల పార్క్‌లో వివిధ సమస్యలకు సంబంధించి పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలు మంత్రికి కలిసి వినతిపత్రాలు సమర్పించారు. పలువురు సమస్యలను విన్న మంత్రి ఫోన్‌లో పలువురు అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు పేద విద్యార్థుల చదువు కోసం మంత్రి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్కర్లు లేక విద్యార్థులే వండుతున్నారు

*నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త*

చదవాలంటే తినాలి, తినాలి అంటే వండి వడ్డించే వారు కూడా ఉండాలి, కానీ అక్కడ వంటలు వండి వడ్డించేందుకు సరపడ సహాయకులు లేకపోవడంతో విద్యార్థులే ఆ పని చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.దూర ప్రాంతాల నుండి చదువుకోడానికి విశ్వవిద్యాలయం ఆవరణలో చేరి హాస్టళ్ళలో ఉండి ఉన్నత విద్యలను అభ్యసిస్తున్న మహాత్మాగాంధి విశ్వ విద్యాలయంలో వారికి భోజనం ఒక భారం అయ్యింది.సుమారు 750 మంది విద్యార్థులు ఉండే హాస్టళ్లలో నిబంధనల ప్రకారం 20 మందికి ఒక సహాయ వర్కరు ఉండాలి , ఉదయం మొత్తం 30 మంది వర్కర్లు ఉండాలి కానీ కేవలం 15 మంది మాత్రమే ఉండడంతో ప్రతి రోజు కొందరు విద్యార్థులే అక్కడ సిబ్బందికి సహాయం చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. హాస్టల్లో సరిపడా డిహెచ్‌హెచ్(డైనింగ్ హాల్ హెల్పర్) లేక విద్యార్థులే చపాతీలు చేసుకునేటువంటి పరిస్థితి ఏర్పడింది.సమస్యలను ఎన్నిసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోవడంలేదని విద్యార్థులు వాపోతున్నారు.తక్షణమే ఉద్యోగుల సంఖ్య పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విశ్వ విద్యాలయంలో సరిపడ సిబ్బంది లేరని , అటు అధ్యాపకులు, ఇటు ఇతర సిబ్బంది కావలసినంత మందిని సమకేర్చుకునేందు నిధులు కేటాయించాలని విసిలు ఎన్నటినుండో ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.మరి విద్యార్థుల కష్టాలు ఏ విధంగా తీరుతాయో వేచి చూడాలి మరి.



# నేడు ప్రజావాణి యధాతథం



**అదికారులంతా పాల్గొనాలి**

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణిలో వచ్చె దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు దారునికి కంపల్సరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో వచ్చు దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుదారులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని, హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మంజూరైన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోండి



**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి**

**అధికారుల సమీక్షలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టీకరణ**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో శంకుస్థాపన చేసిన రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించండి, కొత్తగా మంజూరైన రోడ్లకు టెండర్లను ఆహ్వానించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోండి, నిర్మాణ పనులోలన నాణ్యత ప్రమాణాలు పాటించాలి, రహదారుల నిర్మాణాల్లో లోపాలు ఉంటే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తప్పవు, యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్‌అండ్ బి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తం మాట్లాడారు. ఈ మేరకు ఆర్ అండ్ బి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు మోహన్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

